www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
27.09.2024
సంపుటి:2 సంచిక:332

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



# చెరువులో భారీ భవనం

- బాంబులతో కూల్చేసిన అధికారులు
- సంగారెడ్డి జిల్లాలో హైడ్రా తరహా యాక్షన్
- శిథిలాలు ఎగిరిపడి ఇద్దరికి గాయాలు

..మిగతా 2 లో



## నిర్లక్ష్యానికి కాళేశ్వరమే

# ప్రత్యక్ష సాక్షి

- అధికారులు ఏ తప్పు చేయకూడదు
- వాళ్లు కరెక్ట్ గా ఉండి ఉంటే కాళేశ్వరం కూలేది కాదు
- సాగర్, శ్రీశైలం డ్యామ్ లు లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తున్నాయి
- కానీ కాళేశ్వరం కుప్పకూలింది
- ఇంజినీర్లు సమర్థంగా పనిచేసి ఉంటే ఈ ప్రాజెక్టు కూలేది కాదు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- 700 మంది అసిస్టెంట్ ఇంజినీర్లకు నియామక పత్రాల అందజేత

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

అధికారులు జీవితంలో ఎలాంటి తప్పు చేయకూడదో దానికి ఉదాహరణ కాళేశ్వరం ప్రాజెక్టు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నీటి పారుదల శాఖలో కొత్తగా ఎంపికైన 700 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సీఎం చేతుల మీదగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో ఉన్న జలసౌధలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. 'పైఅధికారులు చెప్పారని నాణ్యత, నిబద్ధత విషయంలో ఎప్పుడూ రాజీపడొద్దు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవు. నాణ్యతగా లేకుంటే.. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు లక్షల ఎకరాలకు నీళ్లు, విద్యుత్ ఇస్తున్నాయి. కానీ, ఐదేళ్ల క్రితం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అప్పుడే కూలిపోయింది. నిర్మాణం పూర్తి కాకముందే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా అధ్యయనం చేయాలి. ఈ ప్రాజెక్టును గత పాలకులు ప్రపంచ అద్భుతంగా వర్ణించారు. కాళేశ్వరం విషయంలో ఎవరిని బాధ్యులుగా చేయాలి? క్షేత్రస్థాయిలో ఇంజినీర్లు సమర్థంగా పనిచేసి ఉంటే.. ఈ పరిస్థితి వచ్చేది కాదు. నిర్మాణ సామగ్రి నాణ్యతగా లేదని ఇంజినీర్లు వెనక్కి పంపి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. ఒక దేశం గొప్పతనాన్ని చెప్పేది ఆ దేశంలోని నిర్మాణాలు, కట్టడాలే'' అని సీఎం అన్నారు. మరో 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ''విద్య, ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాల్సి ఉంది. ప్రతి ఒక్కరికీ విడివిడిగా హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలి. రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల హెల్త్ ప్రొఫైల్స్‌ను డిజిటలైజ్ చేయాల్సి ఉంది. ఈ హెల్త్‌కార్డుల్లో గత చికిత్స వివరాలు పొందుపరుస్తారు''అని తెలిపారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ సంఘం ప్రతినిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో భాగం కావాలని కోరారు.

# పేదలపై హైడ్రా దూకుడేంది?



- 30 ఏండ్లుగా ఉంటున్న ఇండ్లు కూలుస్తారా?
- అవసరమైతే బాధితులతో చర్చించండి
- అక్రమంగా అమ్మినోళ్లమీద చర్యలు తీసుకోండి
- అనుమతులు ఇచ్చిన వాళ్ల మీద కేసులు పెట్టండి
- కట్టు బట్టలతో అమాయకులు రోడ్డున పడుతున్నారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. హైడ్రా దూకుడు పేదలపై ప్రదర్శించవద్దని.. బాధితులతో చర్చించాలని కిషన్ రెడ్డి లేఖలో కోరారు. ఇతర భాగస్వామ్య పక్షాలను పరిగణలో తీసుకోండని, 30 ఏళ్ల క్రితం నిర్మించుకున్న ఇళ్లు అక్రమమని సర్కార్ కూల్చివేస్తే వారి బాధ ఎవరికి చెప్పుకోవాలన్నారు కిషన్ రెడ్డి. అక్రమంగా భూములు అమ్మినవారినీ బాధ్యులను చేయాలి, వారి పై చర్యలు తీసుకోవాలని, రాత్రికి రాత్రి కట్టుబట్టలతో రోడ్డునపడేస్తే వాళ్ల బతుకులు ఏమైపోతాయన్నారు. పాలకుల, అధికారుల అవినీతి, ఓటుబ్యాంకు రాజకీయాల కారణంగా పేదలు, మధ్యతరగతి ప్రజల నుంచి దళారులు దోచుకున్నారని, అన్ని అనుమతులున్న భవనాలను నేలమట్టం చేయడం బాధకరమన్నారు కిషన్ రెడ్డి. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ ఇచ్చే అనుమతులను తప్పు అని హైడ్రా ఎలా నిర్ణయిస్తుందని, మూసీ పరివాహ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వేలాది మంది జీవనోపాధి ఇక్కడే ఉంటుందన్నారు. దుందుడుకు విధానాలతో ముందుకు వెళ్లవద్దని లేఖలో రేవంత్ కు సూచించారు కిషన్ రెడ్డి.

అంతేకాకుండా..' బ్యాంకులకు, బ్యాంకింగ్ యేతర ఆర్థిక సంస్థలు రుణ నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోవద్దు. కూల్చివేతలతో ప్రజలు ఆందోళనలో ఉన్నారని లేఖలో పేర్కొన్న కిషన్ రెడ్డి. ప్రభుత్వ అధికారుల వ్యవహార శైలితో గందరగోళానికి గురవుతున్నారు. అధికారులు ఎలాంటి ప్రకటనలు జారీ చేయకుండా ఆదేశాలివ్వాలని కోరిన కిషన్ రెడ్డి. మీరు తీసుకునే నిర్ణయం అందరికీ న్యాయం జరిగేలా ఉండాలని రేవంత్ కు సూచించిన కిషన్ రెడ్డి. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందని పక్షంలో అవకాశం ఉన్నచోట పేదలు తమ కష్టాన్ని దారబోసి ఇళ్లను నిర్మించుకున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు చేసిన మోసానికి గురయ్యారు. సహజ న్యాయసూత్రాలను ప్రభుత్వం పాటించడం లేదు. ఆక్రమణలను, అక్రమ నిర్మాణాలను మేం సమర్థించం. ఆక్రమణలపై, ఆక్రమ నిర్మాణాలపై. చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా చర్యలు ఉండాలన్నదే మా ఉద్దేశ్యం. హడావుడి చేసి, నిత్యం వార్తల్లో ఉండేందుకే ప్రభుత్వం అక్రమ నిర్మాణాల కూల్చివేతలు.' అని కిషన్ రెడ్డి అన్నారు.



# ఎన్సీపీతో పొత్తు బీజేపీ ఓటర్లకు ఇష్టం లేదు

- మహారాష్ట్రలో బీజేపీ తిరోగమనానికి ఇది ప్రధాన కారణం
- బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం సంచలన వ్యాఖ్యలు చేశారు. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీతో పొత్తు పెట్టుకోవడం బీజేపీ ప్రధాన ఓటర్లకు ఇష్టం లేదని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో బీజేపీ తిరోగమనానికి ఇది ప్రధాన కారణమని అన్నారు. ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడారు. గత లోక్‌సభ ఎన్నికల్లో కంటే బీజేపీ చెత్త ప్రదర్శన ఇదేనని తెలిపారు. సీఎం షిండే శివసేన, బీజేపీ, అజిత్ పవార్ ఎన్సీపీ కలిసి 28 స్థానాల్లో పోటీ చేశాయని చెప్పారు.

# ఫోర్త్ సిటీ కోసం భూములు సేకరించారా?



- మరి ఎలా నిర్మిస్తారు?
- ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములు దీనికి వాడుకుంటారా?
- ఫార్మాసిటీ రద్దు చేస్తామని మీరే ప్రకటించారు కదా..
- మరి ఇప్పుడు ఎందుకు రద్దు చేయడం లేదు
- కోర్టుకు వెళ్లి ఫార్మా సిటీ కొనసాగుతుందని ఎందుకు చెబుతున్నారు?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

ఫార్మాసిటీని రద్దు చేస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ చాలా స్పష్టంగా ఎన్నికలకు ముందు చెప్పింది. ఇబ్రహీంపట్నం, మహేశ్వరంతో పాటు ఇతర వేదికల ద్వారా రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. చాలా మంది నాయకులు స్పష్టంగా చెప్పారు. ఫార్మాసిటీని రద్దు చేసి ఆ భూములను తిరిగి రైతులకు ఇచ్చేస్తాం. బీఆర్ఎస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఫార్మా సిటీ రద్దు అని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటనలు చేశారు. అయితే ఫార్మా సిటీ ఉన్నదా..? పోయిందా..? అని కొందరు రైతులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా సిటీ రద్దు కాలేదు.. అట్లనే ఉందని నిన్న హైకోర్టులో పిటిషన్ వేసింది. నేను ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే సూటిగా అడుగుతున్నా.. సీఎం ఎక్కడ మాట్లాడినా ఉన్న సిటీ గురించి మాట్లాడడం లేదు. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఫోర్త్ సిటీ అని మాట్లాడుతున్నాడు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పు చేతనైతే.. నీ భాషలో చెప్పాలంటే మొగోడివి అయితే చెప్పు.. నీవు చెప్పే ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ కోసం ఒక్క ఎకరమైనా భూసేకరణ చట్టం కింద సేకరించావా..? మీరు ఒక్క ఎకరం భూమి సేకరించకపోతే, మేం గతంలో ప్రతిపాదించిన ఫార్మా సిటీ భూమే అయితే దాన్ని ఇతర అవసరాలకు ఎలా మళ్లిస్తావు..? చివరకు న్యాయమూర్తులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నావు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు.

**ఫోర్ బ్రదర్స్‌కు రియల్ ఎస్టేట్ దందాకు వాడుతా అంటే రైతులు ఊరుకోరు..**

నువ్వు గతంలో చెప్పిన మాట ప్రకారం.. ఫార్మా సిటీని రద్దు చేసిన మాట

..మిగతా 2 లో




## సూపర్ కంప్యూటర్లను ఆవిష్కరించిన ప్రధాని మోదీ

..మిగతా 2 లో

# బై పోల్ కు రెడీ

- బీఆర్ఎస్ ను చిత్తుగా ఓడించేందుకు రెడీ
- తాటాకు చప్పుళ్లుకు భయపడేది లేదు
- గులాబీ పార్టీ గతంలో ఫిరాయింపులు ప్రోత్సహించలేదా!
- పార్టీలను విలీనం చేసుకున్నది మరిచిందా?
- కోర్టు ఏ తీర్పు ఇచ్చినా ఓకే
- ఫిరాయింపు ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

స్టేషన్ ఘన్‌పూర్‌లో అతి త్వరలో ఉపఎన్నిక రానుందన్న మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపై అక్కడి కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘాటుగా బదులిచ్చారు. తన నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైతే.. దానిని ఢీకొట్టడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. మరోసారి చిత్తు కావాలని బీఆర్ఎస్‌కు ఉన్న ఆశని తీర్చడానికి

..మిగతా 2 లో

# కర్ణాటకలో సీబీఐకి నో ఎంట్రీ

- డోర్స్ క్లోజ్ చేసిన ఆ రాష్ట్ర ప్రభుత్వం
- దర్యాప్తు సంస్థను వాళ్లు దుర్వినియోగం చేస్తారు
- పక్షపాత వైఖరి చూపిస్తారు
- అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం
- మూడా కేసు కలకలం రేపుతున్న వేళ కీలక నిర్ణయం

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**



కర్ణాటక సర్కారు సంచలన నిర్ణయం తీసుకున్నది. సీబీఐ రాష్ట్రంలోకి రాకుండా నో ఎంట్రీ బోర్డు పెట్టేసింది. ముడా (మైసూరు నగరాభివృద్ధి సంస్థ)స్కామ్ కర్ణాటక రాజకీయాల్లో కలకలం సృష్టిస్తోంది. ఈ తరుణంలో సిద్ధరామయ్య ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కేసులు విచారించేందుకు సీబీఐకు అనుమతి ఉపసంహరించుకుంది. ఈ కుంభకోణంలో వాస్తవాలు వెలుగుతీసేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థతో దర్యాప్తు చేయించాలని డిమాండ్లు వస్తోన్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. 'రాష్ట్రంలో సీబీఐ విచారణకు అనుమతిని ఉపసంహరించుకుంటున్నాం. ఆ దర్యాప్తు సంస్థను దుర్వినియోగం చేస్తారని ఆందోళన చెందుతున్నాం. వారిది పక్షపాత వైఖరి. ముడా స్కామ్‌తో దీనికి ఎలాంటి సంబంధం లేదు. మేం సీబీఐకి రెఫర్

..మిగతా 2 లో

# డ్వాక్రా మహిళా సంఘాల్లో జోరుగా వసూళ్ల దందా

- రుణాలు మంజూరు చేపిస్తే కమిషన్ ఇవ్వాల్సిందే
- సిపలు-సిసిలు చేతివాటం చూపిస్తున్నారని ఆరోపణలు
- ఎవరికైనా చెబితే గ్రూపులో నుంచి తీసివేస్తామంటూ బెదిరింపులు.
- అధికారుల కనుసైగలో సాగుతున్నట్లు ఆరోపణలు.

..మిగతా 2 లో




విశాలభారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
శుక్రవారం, 27.09.2024
హైదరాబాద్


# అధికారులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష సమావేశం



**కూకట్ పల్లి, విశాలభారతి:** నియోజకవర్గంలో ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మంచినీళ్లు, డ్రైనేజీ , రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులతో కలసి ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజక వర్గంలో మొన్న వచ్చిన భారీ వర్షాల కారణంగా రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిన్నాయి. మంచినీటి పైప్ లైన్ సరిగా లేకపోవడం వల్ల నీళ్లు రావడం లేదని పిర్యాదులు అందాయని ఎమ్మెల్యే అన్నారు. అధికారులు అందరు రాబోయే పండుగలు దృష్టిలో పెట్టుకొని రోడ్లు,డ్రైనేజీ,మంచినీటి వ్యవస్థ పనులు ముమ్మరం చేయాలన్నారు. అదే విధంగా నూతన రోడ్లు డ్రైనేజ్ మంచినీటి వ్యవస్థ వేయడానికి కావలసిన నిధుల కోసం అంచనాలను తయారు చేయాలని అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. బతుకమ్మ పండుగకు రంగదాముని చెరువు వద్ద కావలసిన ఏర్పాట్లను అధికారులు సమన్వయం చేసుకొని ఆడపడుచులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు ఇంజనీరింగ్ ఈ ఈ గోవర్ధన్, శ్రీనివాస్,డిఈలు శ్రీదేవి , శంకర్, ఏఈలు మరియు వాటర్ వర్క్స్ జిఎం ప్రభాకర్ డీజిఎంలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



వీర నారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా వినాయకహిల్స్ అల్మాస్ గూడలో ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు తెలియచేస్తున్న బోయపల్లి రాఘవేందర్ రెడ్డి,ఎదుళ్ల ప్రతాప్‌రెడ్డి, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జెల్ల రమేష్ గౌడ్,మరియు రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళా సంఘాల్లో జోరుగా వసూళ్ల దందా

- రుణాలు మంజూరు చేపిస్తే కమిషన్ ఇవ్వాల్సిందే
- సిఏలు-సిసిలు చేతివాటం చూపిస్తున్నారని ఆరోపణలు
- ఎవరికైనా చెబితే గ్రూపులో నుంచి తీసివేస్తామంటూ బెదిరింపులు.
- పై అధికారుల కనుసైగలో కొనసాగుతున్నట్లు ఆరోపణలు.



**డోర్నకల్ ,విశాలభారతి:**

గత ప్రభుత్వాలు గ్రామీణ మహిళా సంఘాల మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి 10 మంది మహిళలను ఒక గుంపుగా తయారుచేసి మహిళా సంఘం గా ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా సంఘాలకు సంబంధించిన గ్రూపులపై ఆయా గ్రామాలకు చెందిన సీఏలను ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో ఖాతా బుక్కులను,తీర్మానాలను రాసి సంఘాలను సక్రమంగా నడిపించవలసిన బాధ్యత వారిది. కానీ నిర్వాహకులు కొందరు అక్రమార్గంలో వెళ్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహిళా సంఘాల్లో ఎక్కువగా నిరక్షరాశులు ఉండడం వారి అమాయకత్వాన్ని ఆసరగా చేసుకుని తప్పుడు లెక్కలతో మోసం చేస్తున్నట్లు విమర్శలు వేలువెత్తుతున్నాయి. శ్రీనిధి లో వచ్చే డబ్బులను కూడా అందరికి చెప్పకుండా కొందరితోనే సంతకాలు పెట్టించుకుని ఒకరికొ,ఇద్దరికో ఇప్పిస్తున్నారని అంటున్నారు.

**మహిళలకు పంగనామం పెడుతున్న మహిళా సంఘాల సిఏలు-సీసీలు.**

డోర్నకల్ నియోజకవర్గ పరిధిలో ఉన్న మండలాలలో ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తున్న మహిళా మండలలో పనిచేసే సిఏసీసీలు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో బ్యాంకుల నుంచి వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాల ద్వారా మహిళలకు ఇవ్వడం జరుగుతుంది.కానీ మహిళా సంఘాలలో పనిచేసే సీఏలు దీనిని ఆసరాగా చేసుకొని బ్యాంకుల నుంచి డబ్బులు ఇప్పియాలంటే కొంతమేర మాకు డబ్బులు ఇవ్వాల్సిందేనని మహిళా సంఘాల సభ్యులను ఇబ్బంది పెడుతున్నారు.

మహిళా మండలంలో ఉండే మహిళలకు బ్యాంకులలో రుణాలు ఇప్పించే బాధ్యత సీఏ లాది. కానీ బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించిన తర్వాత లక్షకు ఇంత అని మహిళా మండల సభ్యులు నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. మీకు ఎందుకు ఇవ్వాలని అడుగుతే ఇవ్వకుంటే మీకు బ్యాంకు నుంచి రుణాలు ఇప్పించమని,మీ బుక్కులు మీరే రాసుకోండని బెదిరిస్తున్నారని డ్వాక్రా గ్రూప్ మహిళలు అంటున్నారు. సిఏల పనితీరును నిత్యం సీసీలు పర్యవేక్షణలో జరుగుతుంది కానీ సీసీలు కూడా సీఏలతో కుమ్మక్కైనట్టు మహిళా సంఘాల మహిళలు ఆరోపిస్తున్నారు. నిత్యం కూలీ పనులు చేసుకుంటూ నెల నెల డ్వాక్రా గ్రూపుకు డబ్బులు కడుతూ కొంతమేర ఉపశమనం పొందుతున్న మహిళా సంఘాల సభ్యులను ఈ విధంగా ఇబ్బంది పెట్టడం సరికాదని అంటున్నారు. వీటి గురించి బయటకు వచ్చి చెప్పాలంటే భయపడుతున్నారు. అంటే అంత భయానికి గురి చేస్తున్నారని మదన పడుతున్న మహిళలు. ఈ విధంగా వ్యవహరిస్తున్న వారిపై ప్రభుత్వం,పై అధికారులు సైతం నిఘ పెట్టి న్యాయం చేయాలని కోరుతున్నారు.



# పోరాటాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలినక్క యాదగిరి

**ట్యాంక్ బండ్ పై 100 అడుగుల ఐలమ్మ విగ్రహాన్ని పెట్టాలి తెలంగాణ తల్లిగా ప్రకటించాలి:ఐదారి నాగిళ్ళ శంకర్**

**విశాలభారతి, నల్గొండ :** చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆరోరా లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో 129వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మన్ నాగిళ్ళ శంకర్ అధ్యక్షతన కళాశాల ప్రిన్సిపల్ కు చాకలి ఐలమ్మ చిత్రపటాన్ని బాహుకరణంగా ఇవ్వడం జరిగింది.ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి కళాశాల ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి గారు కొబ్బరికాయ కొట్టి కళాశాల విద్యార్థి పెరుమల సరిత స్వీట్లు పంచడం

అనంతరం. కళాశాల ప్రిన్సిపల్ నక్క యాదగిరి ముఖ్యఅతిథిగా పాల్గొని.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది రాబోయే తరతరాలకు స్ఫూర్తి ఉండే విధంగా ఐలమ్మ చేసినటువంటి పోరాటాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జరగబోయే పోరాటాలకు ఆదర్శంగా ఎలా మనం తీసుకోవాలని ఇప్పటివరకు జరిగిన పోరాటాలలో అందరు కూడా ఐలమ్మ మనస్ఫూర్తిగా తీసుకోవడం జరిగిందని అన్నారు.ఫౌండర్ చైర్మన్ ఐదారి శంకర్ మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు నిరంతర స్ఫూర్తి చాకలి ఐలమ్మ మన తెలంగాణ తల్లిగా గుర్తించి చాకలి ఐలమ్మ సచివాలయ ప్రాంగణంలో విగ్రహం పెట్టాలని దీనితోపాటు 100 అడుగుల చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పైన పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు

అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యాలయాలకు ప్రభుత్వ కార్యాలయాలకు చాకలి ఐలమ్మ చిత్రపటాలను పంపిణీ చేసి ప్రభుత్వం ప్రతి సంవత్సరము అధికారికంగా చేయాలని ఇప్పుడు నిర్వహిస్తున్న గాని అడపదడగా అడపాదడపగా నడుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో తెలంగాణలో చాకలి ఐలమ్మ సంఘం విస్తృత కార్యక్రమాలు చేపడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి లీగల్ అథారిటీ నారపాక అంజి,మేనక,అక్కనపెల్లి స్నేహిత,కవిత, కళ్యాణి.రింకు చౌదరి,వర్ష,భార్గవి. పెరిక అభిలాష్ ఆదిత్య రెడ్డి నరసింహ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం.




# చెరువులో భారీ భవనం

- బాంబులతో కూల్చేసిన అధికారులు
- సంగారెడ్డి జిల్లాలో హైడ్రా తరహా యాక్షన్
- శిథిలాలు ఎగిరిపడి ఇద్దరికి గాయాలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మధిర గ్రామం కుతుబ్ శాయి పేట్ గ్రామంలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు అక్రమ నిర్మాణాన్ని గుర్తించారు. కొందరు వ్యక్తులు చెరువులోనే బహుళ అంతస్తుల భవనం కట్టడంతో చర్యలు తీసుకున్నారు. బాంబుల ద్వారా అక్రమ కట్టడాన్ని నేలమట్టం చేశారు. ఈక్రమంలో బాంబులు పేలి శిథిలాలు ఎగిరిపడటంతో ఇద్దరికి గాయాలయ్యాయి. సికింద్రాబాద్‌కు చెందిన వ్యక్తి 12 సంవత్సరాల క్రితం మల్కాపురం పెద్దచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఈ భవనాన్ని నిర్మించారు. నీళ్లలో అడుగు పెట్టకుండా లోనికి వెళ్లడానికి కొంత దూరం నుంచే మెట్లు కట్టారు. యజమాని కుటుంబ సభ్యులు వారాంతాల్లో వచ్చి ఇక్కడ సేదతీరుతూ ఉండేవారు.

# సూపర్ కంప్యూటర్లను ఆవిష్కరించిన ప్రధాని మోదీ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

దేశీయంగా అభివృద్ధి చేసిన మూడు సూపర్ కంప్యూటర్లను ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. శాస్త్రీయ పరిశోధనల కోసం రూ.130 కోట్లతో పుణె, దిల్లీ, కోల్‌కతాలో ఏర్పాటు చేసిన పరమ్ రుద్ర సూపర్ కంప్యూటర్లను నుంచి ఆయన దిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. వాతావరణ పరిశోధనల కోసం రూ.850 కోట్లతో రూపొందించిన హైపెర్ఫామెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్‌ను సైతం ప్రధాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాస్త్ర, సాంకేతిక రంగంలో చాలా గొప్ప విజయాలు సాధించిన రోజుగా పేర్కొన్నారు. సాంకేతిక విప్లవ యుగంలో కంప్యూటింగ్ సామర్థ్యం జాతీయ సామర్థ్యానికి ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. సాంకేతిక, కంప్యూటింగ్ సామర్థ్యంపై ఆధారపడని రంగమంటూ ఏదీ లేదని తెలిపారు. ఈ సాంకేతిక విప్లవంలో మన వాటా బిట్స్, బైట్స్‌లో కాదు, టెరా బైట్లు, పెటా బైట్లలో ఉండాలన్నారు. భారతదేశం సైన్స్, టెక్నాలజీ, పరిశోధనలకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సొంతంగా సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌ను నిర్మించి ప్రపంచంలోని సరఫరా గొలుసులో కీలకంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సైన్స్ ప్రాముఖ్యత కేవలం ఆవిష్కరణలు, అభివృద్ధి వరకే పరిమితం కారాదన్న ప్రధాని, దేశంలో ఆఖరి పౌరుడి ఆకాంక్షలను సైతం నెరవేర్చేలా ఉండాలన్నారు.



# పార్కు స్థలంను కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**నవజీవన నగర్ రెసిడెన్షియల్ అసోసియేషన్ సభ్యుల హెచ్చరిక**

**కూకట్ పల్లి,విశాలభారతి:** కాలనీ వాసుల ఆహ్లాదకరమైన వాతావరణం కోసం,కొన్ని ఏళ్ల క్రితం ప్రభుత్వ స్థలాన్ని పార్కుగా ఏర్పాటు చేశామని దానిని కబ్జాకు గురి కాకుండా కాపాడుకుంటాం అని నవజీవన రెసిడెన్షియల్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా గురువారం కాలనీ లోని కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాలనీ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్,జనరల్ సెక్రెటరీ విజయ భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ బాలనగర్ మండలం నవజీవన కాలనీలో నాళాని అనుకోని సర్వే నంబర్ 69 లో 11 గుంటాల ప్రభుత్వ భూమిని పార్కుగా చేశామన్నారు.పిల్లలు వృద్ధులు మహిళను నిత్యం పార్కును వినియోగిస్తూ,విద్యార్థులు వాలీబాల్ ల్లాంటి క్రీడలు ఆడుతూ ప్రావీణ్యం పొందుతున్నారని అలాంటి విలువైన 7 కోట్లు రూపాల స్థలమును ఒక కబ్జా కోరు కన్నేసి కాజేసే ప్రయత్నం చేస్తూన్నారని తెలిపారు.పార్క్ స్థలాన్ని తనది అంటూ అధికారులను తప్పదోవ పట్టిస్తు నకిలీ పత్రాలను సృష్టించి అధికారులతో ఎవరూ లేని సమయాలలో సర్వే చేపిస్తున్నారని ఆరోపించారు.కాలనీ ఏర్పడినప్పటి నుండి సర్వేలు జరిగాయని వాటిలో ప్రభుత్వం తరపున ఏ.డి సర్వే కూడా జరిగింది అని దానిలో ప్రభుత్వ స్థలమే అని అధికారులు తేల్చారు అని వివరించారు. ఈ ప్రభుత్వ స్థలం ఇప్పటికైనా ఎమ్మార్వో తో పాటు కూకట్ పల్లి జోనల్ కమిషనర్ చర్యలు చేపట్టి పార్కు స్థలాలను కాపాడి, కాలనీ వాసులకు ఉపయోగపడేలా పార్కును పునరుద్ధరించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి సైతం తీసుకొని వెళ్తామని కాలనీవాసులు ఈ సందర్భంగా తెలిపారు



# చాకలి ఐలమ్మను పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి,విశాలభారతి:** భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మని బండి రమేష్ కొనియాడారు. మూసాపేటలోని రజక సంఘం అధ్యక్షుడు నోముల సుందర్ ఆధ్వర్యంలో 129వ జయంతి వేడుకలకు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి సమాజంలో ఉండే మహిళలు అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా బండి రమేష్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి కోటిలోని మహిళా కళాశాలలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం మహిళల పట్ల ఆయనకున్న గౌరవాన్ని తెలియజేస్తుందన్నారు. అనంతరం విగ్రహ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు ,లక్ష్మయ్య,నాగిరెడ్డి, ప్రతాపరెడ్డి, కర్కా పెంటయ్య, రఘు,పుష్ప రెడ్డి, నయీమ్, చున్నుపాషా ,సతీష్ గౌడ్, సుధాకర్, ప్రభాకర్,జమీర్,షకీల్,అరుణ్, సచిన్,శివ చౌదరి,బొచ్చుమల్లి సంధ్య, జేజమ్మ కర్రెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బై పోల్ కు రెడీ

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ రెడీగా ఉందంటూ ఎద్దేవా చేశారు. కొన్ని రోజులుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యంత కీలకంగా ఉన్న స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో అతి త్వరలో ఉప ఎన్నిక రానుందని, అందులో బీఆర్ఎస్ అభ్యర్థి తాటికొండ రాజయ్య ఘన విజయం సాధిస్తారంటూ బీఆర్ఎస్ వర్కింట్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జోస్యం చెప్తున్నారు. ఆయన వ్యాఖ్యలపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ చేసే తాటాకు చప్పుళ్లకు భయపడే పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదని, నిజంగా కేటీఆర్ చెప్తున్నట్లు ఉపఎన్నిక జరిగితే.. ఇక్కడ బీఆర్ఎస్‌కు డిపాజిట్స్ కూడా దక్కవని వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని, బీఆర్ఎస్‌ను మళ్ళీ ప్రజలు నమ్ముతారని అనుకోవడం కేటీఆర్ అజ్ఞానమే అవుతుందంటూ ఎద్దేవా చేశారు. ''నా మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఎందరో నా ముందు ఎగిరారు. వాళ్లంతా కూడా రెక్కలు విరిగి కిందపడటం కాదు.. కనుమరుగైపోయారు. రాష్ట్రం వచ్చిన తర్వాత పదేళ్ల కాలం ప్రభుత్వాన్ని నడిపిన బీఆర్ఎస్.. అధికారంలో ఉన్న సమయంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన 38 మందిని కండువా కప్పి మరీ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించింది. వాళ్లు ఇప్పుడు వచ్చి సిగ్గు ఎగ్గు లేకుండా నైతిక విలువలు అంటూ మాట్లాడాటం వింతగా ఉంది'' అని చురకలంటించారు. అదే విధంగా పార్టీ ఫిరాయింపు నేతలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్‌పై కోర్టు ఏ తీర్పు ఇచ్చినా తాను స్వీకరిస్తానని, నిజంగా ఉపఎన్నికే వచ్చినా దానిని ఎదుర్కోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని పునరుద్ఘాటించారు.

**కడియం వివాదమేంటంటే..**

గతేడాది తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరి.. బీఆర్ఎస్ తరపున స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కాగా ఈ ఏడాది జరిగిన పార్లమెంటు ఎన్నికల ముందు ఆయన పార్టీ మారారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తన కూతురు కడియం కావ్యకు టికెట్ ఖరారు చేసుకుని ఆయన కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేల వలసలు షురూ అయ్యాయి. వాటిలో భాగంగానే కడియం శ్రీహరి కూడా కాంగ్రెస్ గూటికి చేరారు. దీంతో తమ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచి.. ఇప్పుడు పార్టీ ఎలా మారుతారని కడియం శ్రీహరి సహా పది మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ ప్రశ్నించింది. ఈ క్రమంలోనే ఈ పార్టీ ఫిరాయింపు నేతలందరిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ.. హైకోర్టును ఆశ్రయించింది. బీఆర్ఎస్ పిటిషన్‌ను విచారించిన కోర్టు.. సదరు ఎమ్మెల్యేలకు నోటీసులు కూడా జారీ అయ్యాయి. ఈ క్రమంలోనే తెలంగాణలోని పలు నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు తప్పవా అన్న చర్చ తీవ్రంగా జరుగుతోంది.

# కర్ణాటకలో సీబీఐకి నో ఎంట్రీ

మొదటిపేజీ తరువాయి

చేసిన అన్ని కేసుల్లో ఛార్జిషీట్లు దాఖలు చేయలేదు. ఎన్నో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మేం రెఫర్ చేసిన కేసుల్ని వారు తిరస్కరించిన సందర్భాలు అనేకం. వారు (సీబీఐని ఉద్దేశించి) తప్పుడు మార్గంలో పడకుండా నియంత్రించడానికే ఈ నిర్ణయం తీసుకున్నాం'' అని కర్ణాటక న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ మీడియాతో మాట్లాడారు. అలాగే తన అనుమతి లేకుండా గవర్నర్ అడిగిన ఎలాంటి సమాచారం అందించకూడదని రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి కర్ణాటక కేబినెట్ ఆదేశాలు ఇచ్చింది. ఇలా అనుమతి నిరాకరించిన రాష్ట్రాలు చాలానే ఉన్నాయి. అయితే అవన్నీ విపక్ష పార్టీల పాలనలో ఉన్నవి కావడం గమనార్హం. ఇలా అనుమతిని నిరాకరించిన రాష్ట్రాల్లో.. ఏదైనా కేసును సీబీఐ విచారించాల్సి వస్తే, దానికి సదరు ప్రభుత్వం రాతపూర్వక అనుమతి తప్పనిసరి. ఇప్పుడు బెంగాల్‌లో ఆర్జీ కర్ ఆసుపత్రిలో చోటుచేసుకున్న హత్యాచార ఘటనలో సీబీఐ దర్యాప్తు ఆ కోవలోనిదే.

# ఫోర్త్ సిటీ కోసం భూములు సేకరించారా?

మొదటిపేజీ తరువాయి

నిజమే అయితే.. ఆ భూములను రైతులకు తిరిగిచ్చే పని చేయ్. అలా కాకుండా ఫోర్త్ సిటీ కడుతా.. ఫిఫ్త్ సిటీ కడుతా.. మా ఫోర్ బ్రదర్స్‌కు రియల్ ఎస్టేట్ దందాకు వాడుతా అంటే రైతులు ఊరుకోరు. ఏ రైతులైతే నీకు ఓటేశారు.. వారే నీ పార్టీ అంతు చూస్తారు. రేపు ప్రభుత్వం కోర్టులో స్పష్టంగా చెప్పాలి. లక్షలాది మందికి ఉపాధి కల్పించే ఫార్మా సిటీ కడుతున్నారా..? లేదా..? అదే విధంగా కోర్టు కూడా నోటీసు చేయాలని న్యాయమూర్తులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఫార్మా సిటీ కోసం ఏడేండ్లు కష్టపడి రైతులను ఒప్పించి, మెప్పించి.. నానా తంటాలు పడి సేకరించిన 14 వేల ఎకరాల్లో 64 వేల కోట్ల పెట్టుబడులు రావాలని లక్షలాది మంది ఉద్యోగ ఉపాధి అకాశాలు రావాలని ఫార్మాసిటీని ప్రతిపాదించామని కేటీఆర్ తెలిపారు.

**వేల కోట్లు నొక్కేయాలనే ఆలోచనలో ప్రభుత్వం..**

ఫార్మా సిటీ కోసం ఆనాడు సేకరించిన 14 వేల ఎకరాలు కండిషనల్ ల్యాండ్ అక్విజిషన్ కింద తీసుకున్నాము. అంటే ఫార్మా సిటీ కోసమే మేము తీసుకుంటున్నాము అని స్పష్టంగా జీవోలో పేర్కుంటూ ఫార్మా సిటీ కోసం భూములను తీసుకున్నాం. ఇవాళ ఆ భూములను రియల్ ఎస్టేట్ దందా కోసం, ఫ్యూచర్ సిటీ అనే డ్రామాల కోసం, ఫోర్త్ సిటీ అనే హంగామా కోసం, ఏఐ సిటీ అనే హడావుడి కోసం మళ్లించి దాంట్లో నుండి వేల కోట్లు నొక్కేయాలనే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇది పక్కా రియల్ ఎస్టేట్ స్కాం.. దీన్ని న్యాయమూర్తులు గమనించాలని కోరుతున్నాను. భూదందాలను తప్పకుండా బయట పెడుతాం. ఫార్మా సిటీ విషయంలో ప్రభుత్వాన్ని అడుగుతున్నా.. ఫార్మా సిటీని కొనసాగిస్తే 14 వేల ఎకరాల్లో ఉండాలి లేదా రద్దు చేస్తే ఆ భూమి రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను

# మహిళల వీరత్వం చాటి చెప్పిన పోరాట యోధురాలు ఐలమ్మ



**ఆకనపల్లి విశాల భారతి** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని ఆకేనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ గురించి ప్రధానోపాధ్యాయురాలు పిల్లలకు వివరించారు. ఇందులో భాగంగా తెలంగాణ ఎంతోమంది వీరులకు వీర వనితలకు పుట్టినిల్లు అని తెలియజేశారు. అట్లాంటి వీర వనితల్లో ఒకరు చాకలి ఐలమ్మ నాటి కాలంలో పాలకులను ఎదిరించి తెలంగాణ మహిళల వీరత్వం చాటి చెప్పిన పోరాట యోధురాలు ఐలమ్మ అని వివరించారు. చాకలి ఐలమ్మ ఓరుగల్లు జిల్లా రాయపర్తి లోని కిస్తాపురంలోని ఓరుగంటి మల్లమ్మ సాయన్నల ముద్దుల కూతురై పుట్టింది. రజక కులంలోని రత్నదీపమై ఊరువాడన పేరొందింది. తాను 13వ ఏటనే చిట్యాల నరసింహులు ఇల్లాలై మెట్టినింటిలోన మెరిసింది. కులకాయికముతోని కూటికి జాలక వ్యవసాయంను కూడా చేసింది. ఏటా పంటలు పండించి సొంత ఇంటిని కూడా నిర్మించుకున్నది. అలాంటి వీరవనితలు తెలంగాణలో ఎంతోమంది ఉన్నారని వారందరినీ గుర్తు చేసుకుంటూ వారి అడుగుజాడలలో నడవాలని వారిని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జేరిపోతుల రాజేశ్వరి, ఉపాధ్యాయురాలు కె జ్యోతి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

- **దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

**వనపర్తి, విశాల భారతి::** వేకువ జాము నుంచి నిరంతరం పరిశుభ్రతే బాధ్యతగా నిర్వర్తిస్తున్న పారిశుద్ధ కార్మికులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలోని ఎంపీడివో ఆఫీస్ లో పారిశుద్ధ్య కార్మికుల కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయిన హాజరై పరిశుద్ధ కార్మికుల ఆరోగ్య పరీక్షలను పర్యవేక్షించారు. అనంతమైన మాట్లాడుతూ.. పాశుద్ధ్య కార్మికులు పరిశుభ్రతనే బాధ్యతగా కాకుండా వారి జీవన విధానం కూడా ఆరోగ్యంపై ఇమిడి ఉంటుందన్నారు. వారు చేస్తున్న పని శ్రమను ధారపోస్తున్నారని పరిశుద్ధ కార్మికులను అభినందించారు. పరిశుద్ధ కిట్టును, మల్టీపర్పస్ వర్కర్లకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ129వ జయంతి

**ఆర్మూర్, విశాల భారతి** నవిపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలో రజక సంఘ సభ్యుల ఆద్వర్యంలో గురువారం ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతిని నిర్వహించారు. విగ్రహనికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ గొప్పతనాన్ని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్లను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక సంఘం ఆద్యక్షులు దేవన్న,ఉపాద్యక్షులు భోజేందర్ సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు,మాజి సర్పంచులు ద్యాగ సరిన్, మగ్గరి నర్సింగ్ రావు,మాజి ఉప సర్పంచ్ లక్ష్మణ్,గ్రామబివృద్ధి కమిటి సభ్యులు సురేష్, స్వామి, మోహన్, నవిన్, గ్రామస్థులు ఆడేపు కిషాన్, చిన్నదొడ్డి ప్రవిణ్, శ్రీనివాస్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహణ

**ధర్పల్లి, విశాల భారతి:** ప్రతి గ్రామంలో పరిశుభ్రత కోసం నిరంతరం వారి సేవలందిస్తున్న పరిశుద్ధ కార్మికులు సరైన ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా "సఫాయిమిత్ర సురక్ష శివిర్'' ధర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మండలంలోని (22) ఇరవై రెండు గ్రామాలకు చెందిన (116) వంద పదహారు మంది పరిశుద్ధ కార్మికులకు వైద్యునిచే వైద్య పరీక్షలు నిర్వహించి బీపీ, షుగర్, రక్త నమూనాలు సేకరించి వారికి తగిన సలహాలు మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సుశాంత్ రెడ్డి, ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపీఓ, నర్సింగ్ ఆఫీసర్ సృజన, దినేష్, సూపర్వైజర్ భూలక్ష్మి, సిబ్బంది కృష్ణ, మురళి, పద్మ, సంతోష్, హేన్నమ్మ, గంగామణి, సుప్రియ,లింకు వర్కర్స్ స్కీం వై.ఆర్.జి కేర్ సిబ్బంది సుధాకర్, సుప్రియ, ఆశా కార్యకర్తలు అన్ని గ్రామ పంచాయతీల సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ

- **గూడూరు లక్ష్మీ నరసింహ రెడ్డి**

**ఆమనగల్లు, విశాల భారతి** తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గురువారం కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ కూడలిలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు లక్ష్మి నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని అన్నారు. 2022 సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. చాకలి ఐలమ్మ చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరిచి, భావితరాలకు ఆదర్శప్రాయంగా ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్,ఉపసర్పంచ్ రామకృష్ణ, మాజీ వార్డు సభ్యులు మహేష్ నాయకులు నరసింహ,బాల్ రాజు, కరుణాకర్, వెంకటేష్, కృష్ణయ్య,శేఖర్, మహేష్, వేణు, శ్రీశైలం, సురేష్,టిల్లు తదితరులు పాల్గొన్నారు.

## 6వ మహాసభ విజయవంతం చేయండి



**భీమదేవరపల్లి, విశాల భారతి** భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆరవ మహాసభ హనుమకొండ కరిష్మా గార్డెన్ లో వచ్చేనెల 5న నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు పూసల సంపత్ తెలిపారు. మండలంలో ముల్కనూరు చౌరస్తాలో గురువారం మహాసభ సంబంధించిన కల పత్రాలను ఆవిష్కరించారు. ఈ సభకు కార్మికులు హాజరై విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మాడుగుల రాజు, కార్యదర్శి బోడ రాజు, తూముల చిరంజీవి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక సహకార సంఘంకు స్థలం కేటాయించాలి

- **ఎమ్మెల్యేకు పిఎసిఎస్ పాలకవర్గం వినతి**

**ఆమనగల్లు విశాల భారతి:** గత అసెంబ్లీ ఎన్నికల కోడ్ కారణంగా ప్రాథమిక సహకార సంఘం కోసం మల్టీ సర్వీసెస్ సెంటర్ (ఎం ఎస్ సి) స్కీం కింద కడ్తాల పట్టణంలో సేకరించిన 1.20 గుంటల భూమికి సంబంధించి ప్రోసిడింగ్ దశలోనే పనులు నిలిపివేశారని వెంటనే ఆపనులను ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస గృహంలో కలిసి వినతి పత్రం అందజేసినట్లు డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు, కడ్తాల సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. సింగల్ విండో చైర్మన్ వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో ప్రాథమిక సహకార సంఘం సొసైటీ పాలకవర్గంతో కలిసి ఎమ్మెల్యేకు సమస్యను వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ కడ్తాల పట్టణంలో గత ప్రభుత్వ హయాంలో ప్రాథమిక సహకార సంఘం కు కేటాయించేందుకు 1.20 గుంటల భూమి సేకరణ కోసం చర్యలు చేపట్టడం జరిగిందని ఆ పనులు ఎన్నికల కోడ్ కారణంగా మధ్యలోనే నిలిచిపోయాయనీ గుర్తు చేశారు. వెంటనే ఎమ్మెల్యే నారాయణరెడ్డి చొరవ తీసుకొని స్థలన్ని ఎంపిక చేసి సహకరించాలని కోరినట్లు తెలిపారు. ఆమనగల్లు పట్టణంలో ప్రాథమిక సహకార సంఘం కోసం 500 గజాల స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. పట్టణంలో రైతులకు అనువైన స్థలాన్ని నడిబొడ్డున 500 గజాలు సహకార సంఘంకు కేటాయిస్తే రైతులకు వ్యాపార నిమిత్తం ఎంతో అనువుగా ఉంటుందన్నారు. అక్టోబర్ మాసంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా సొసైటీ పాలకవర్గం ఎమ్మెల్యేకు విన్నవించినట్లు డిసిసిబి డైరెక్టర్ వెంకటేష్ తెలిపారు. దీనికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి వెంటనే కడ్తాల తహసిల్దార్ ముంతాజ్ బేగం తో ఫోన్లో మాట్లాడి పిఎసిఎస్ కోసం కేటాయించిన భూమికి సంబంధించి సర్వే నిర్వహించి పూర్తి నివేదికను తనకు అందజేయాలని ఆదేశించారు.



## చాకలి ఐలమ్మ అందరికీ పోరాట స్ఫూర్తి

- **దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

**దేవరకద్ర, విశాల భారతి::** చాకలి ఐలమ్మ అందరికీ ఉద్యమ, పోరాట స్ఫూర్తిని అని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. కొత్తకోట మండల కేంద్రంలో రజాక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని కార్యక్రమాన్ని చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. ఐలమ్మ పోరాట స్ఫూర్తిని తెలంగాణ ఉద్యమానికి ప్రేరేపణ కలిగించి తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. రజాకార్లతో జమిందార్ వ్యవస్థ భూమికోసం పోరాడి వీర వనిత అని అప్పటి మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీకి స్ఫూర్తిగా నిలిచి ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు భూములు పంచిందని గుర్తు చేశారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాకలి ఐలమ్మ ఉద్యమానికి ప్రతీకగా నిలిచేందుకు మహిళా యూనివర్సిటీ పేరు ఐలమ్మ పేరుగా నామకరణం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రజాక నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఆమనగల్లు ఎంఈఓగా పగిడిపాల పాండు

**ఆమనగల్లు, విశాల భారతి:**ఆమనగల్లు మండల నూతన విద్యాధికారిగా పగిడిపాల పాండు నియమితులయ్యారు. ఆయననునియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులుజారీ చేశారు. నియమితులైన ఆయన మండల విద్యా వనరుల కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తానని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం ఆమనగల్లు ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత్, రాష్ట్ర నాయకులు లండం మల్లేష్, కోట్ర సురేష్, గండికోట విజయ్, చెన్నంచెట్టి మల్లేష్, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంఈఓ కు సన్మానం



**ఆర్మూర్, విశాల భారతి** నూతనంగా నియామకమైన ఆలూరు మండల మొట్టమొదటి ఎంఈఓ యం. నరేందర్ ను గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలూరు ఉపాధ్యాయులు, పిఆర్టియు, ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం అసోసియేషన్ ఆలూర్, ఆర్మూర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పోలీస్ అధికారులు అందుబాటులో ఉంటాం

- **ఆదివాసి గిరిజన పిల్లలు కూడా ఉన్నత విద్యను అభ్యసించి వైద్య, విద్య, పోలీస్ వృత్తులు నిర్వహించాలి**
- **మారుమూల ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలని కలిసి కష్టసుఖాలు తెలుసుకున్న**
- **ఏడూళ్ల బయ్యారం ఎస్ఐ రాజకుమార్**

**పినపాక, విశాలభారతి:** బోటుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల చింతలపాడు, వలస ఆదివాసి గ్రామాన్ని గురువారం నాడు సిఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి ఏడూళ్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ సందర్శించారు. ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయం అని గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగుపడ్డాయని ఈ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్ అన్నారు. అత్యంత మారుమూల ప్రాంతాల్లో నివాసం ఉండే ఆదివాసీలతో కలిసి కష్టసుఖాలను తెలుసుకున్నారు. మీ సంక్షేమమే మా లక్ష్యం అంటూ భరోసా ఇచ్చారు. గిరిజనుల శ్రేయస్సు కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందని, తమ పిల్లలు చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటుందనన్నారు. ఆదివాసీ, గిరిజనుల పిల్లలు కూడా ఉన్నత విద్యనభ్యసించి జీవితంలో డాక్టర్, పోలీస్ వంటి వృత్తులు నిర్వహిస్తుంటే చూడాలని ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అసాంఘిక శక్తులకు సహకరించి కేసుల పాలు కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఒకవైపు వారోత్సవాలు మరోవైపు ముమ్మర తనిఖీలు

- **అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి**
- **ఎస్సై రాజేందర్**

**కరకగూడెం, విశాలభారతి:** మావోయిస్టులు వారోత్సవాల సందర్భంగా మండలంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్సై రాజేందర్ నేతృత్వంలో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. కరకగూడెం మండల ప్రధాన కేంద్రాలతో పాటు వివిధ గ్రామాలలో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలో గల గ్రామాలలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు, వాహనాలు ఏవైనా ప్రజలు గుర్తించినట్లయితే తమకి సమాచారం ఇవ్వాలని ఎస్సై రాజేందర్ ప్రజలను కోరారు. ప్రతి వాహనదారుడు పత్రాలు కలిగి ఉండాలని ఆయన అన్నారు. ప్రజలు వాహనదారులు కొత్త వ్యక్తులు తారాసపడిన అనుమానితులుగా గుర్తించిన తక్షణమే వందకు ఫోన్ చేయాలని ఆయన కోరారు.



## బీసీ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**కల్వకుర్తి, విశాల భారతి** కల్వకుర్తి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గురువారం బిసి మహాధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు. బిసి సమగ్ర కులగనన, స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు డిమాండ్ చేస్తూ బీసీ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన ఈనెల 28న తహసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద చేపట్టబోయే మహా ధర్నా కార్యక్రమంను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి మహాసభ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, సింగం విజయ్ గౌడ్, పెద్దయ్య యాదవ్, ఎముక జంగయ్య, గంగాధర్, దారమోని గణేష్, బన్నె శ్రీధర్, చిత్తాపురం అనిల్, గిరి నాయక్, భీమయ్య గౌడ్, శేఖర్ గౌడ్, రవి యాదవ్, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి అండగా టాస్క్ సి.ఓ.ఓ

**కల్వకుర్తి, విశాల భారతి** వెల్దండ మండలం బండోనిపల్లి గ్రామానికి చెందిన ఏకుల అర్జున్ కుటుంబానికి టాస్క్ సీ ఓ ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గురువారం రూ.43వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఏకుల అర్జున్ కుటుంబం గత కొంత కాలంగా ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న రాఘవేందర్ రెడ్డి వెంటనే స్పందించి ఆ కుటుంబానికి జీవనోపాధి కల్పనకై తక్షణసాయంగా ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. పేద ప్రజలకు ఎల్లపుడూ ఐక్యత ఫౌండేషన్ సేవలు అందుబాటులో ఉంటాయని, నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన ఎప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులతో పాటు బండోనిపల్లి గ్రామస్తులు రవి, ఉపేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహంలో సౌకర్యాలు మెరుగుపరచాలి

- **తహశీల్దార్ కి, విద్యాశాఖ అధికారిణి కి వినతి పత్రాలు అందజేత**



**మణుగూరు, విశాలభారతి:** షెడ్యూల్డ్ కులాల వసతి గృహం (ఎస్ సి బాయ్స్ హాస్టల్)లో సౌకర్యాలు మెరుగుపరచాలి కోరుతూ గురువారం మణుగూరు మండల తహశీల్దార్ వి. రాఘవ రెడ్డికి విద్యాశాఖ అధికారిణి స్వర్ణ జ్యోతి కి వినతి పత్రాలు అందజేసినట్లు సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని సమితి సింగారం పంచాయతీ పరిధిలోని అశోక్ నగర్ మణుగూరు ఆర్టీసీ డిపో వెనుక గల ఎస్ సి బాయ్స్ హాస్టల్ లో సరైన వసతి సౌకర్యాలు లేవని భోజనాలు కూడా సరిగా ఉండటం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారన్నారు. ఈ ఆరోపణ నేపథ్యంలో ఆదివారం తనిఖీలు చేసిన ఏఎస్డబ్ల్యూఓ హనుమంతరావు వచ్చి ఉదయాన్నే పిల్లలతో టిఫిన్ చేశారని హాస్టల్ కు సంబంధించిన సమస్యలపై విచారణ చేపట్టకపోగా విద్యార్థులను కూడా ఏమీ అడగలేదని విద్యార్థులు తనకు తెలిపారన్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వాచ్ మెన్ అనివార్య కారణాల వలన ఆయన మరొకరని పనిలోకి పడితే ఎండాకాలం రెండు నెలలు చేసుకోమని చెప్పితే ఎండాకాలం అయిపోయినా గాని అతడు ఖాళీ చేయకపోగా రాజకీయ నాయకులను ఆశ్రయించారని అతని భార్యకి ఎటువంటి సంబంధం లేకున్నా హాస్టల్లోకి వచ్చి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారన్నారు. వారికి వచ్చే గుడ్లు కూడా ఆమె తీసుకొని వెళుతుందంట విద్యార్థులు ఆమె మీద తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని,అడిగితే నేను ఫలానా ప్రజాప్రతినిధి మనిషిని నేను అని విద్యార్థులను వార్డెన్ ను బెదిరిస్తోందని విద్యార్థులు ఆరోపిస్తున్నారన్నారు.



# కార్మికులపై బెదిరింపులకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లు

- **పట్టించుకోని ప్రభుత్వ అధికారులు**

**మణుగూరు, విశాలభారతి:** మిషన్ భగీరథ పోచంపాడు కంపెనీలో పని చేస్తున్న 40 ఎం.ఎల్.డి కార్మికులు ఐదు నెలలుగా జీతాలు రాని పక్షంలో సెప్టెంబర్ 3 నుండి శాంతియుతంగా ధర్నాలను సిఐటియు ఆధ్వర్యంలో 24వ రోజు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. శాంతియుతంగా నిర్వహిస్తున్న మిషన్ భగీరథ కార్మికులపై కాంట్రాక్టు అధికారులు, బెదిరింపులకు గురి చేస్తున్నారు అని కార్మికులు తమ గోడును వ్యక్తం చేస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తనకు న్యాయం చేయవలసిందిగా వేతనాలు సక్రమంగా ఇవ్వాలని అడగగా ఇలా బెదిరించడం ఎంతవరకు న్యాయం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చొరవ చూపి జీతాలు ఇప్పించాలని, లేని పక్షంలో నీటిని నిలిపివేసి విధులు బహిష్కరిస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మొత్తం కూడా మిషన్ భగీరథ నీరు నిలుపుదల అవుతాయని, ప్రజలు చాలా ఇబ్బందికి గురికావాల్సి వస్తుందని సిఐటియు నాయకులు, మిషన్ భగీరథ కార్మికులు ప్రభుత్వ అధికారులను, కాంట్రాక్టులను హెచ్చరించారు. 0వేతనాలు సరిగా రాక బయట అప్పు పుట్టక, కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్నాం అని వాపోయారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో 43,791 కోట్ల బడ్జెట్ తో గత బీఆర్ఎస్ తెలంగాణ ప్రభుత్వం ఈ మిషన్ భగీరథను ప్రారంభించింది. 16,000 మంది కార్మికులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నారు. కార్మికులకు ప్రభుత్వం నెలకు రూ.19 వేల జీతం ఇస్తుంటే పోచంపాడు కంపెనీ కంపెనీ, అధికారులు కుమ్మక్కై రూ.13 వేలు మాత్రమే ఇస్తున్నారని వాపోయారు. ఐదు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు గద్దల శ్రీనివాసరావు, గుండు సతీష్, పాయం నాగరాజు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగ పోరాటంలో ఐలమ్మ తెగువ మనందరికి ఆదర్శం

**బాల్కొండ, విశాల భారతి** భీమ్‌గల్ మండలం రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 129 జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి రజక సంఘం సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం అంటేనే చాకలి ఐలమ్మ గుర్తుకొస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటంలో ఆమె చూపిన తెగువ మనందరికి ఆదర్శమని పేర్కొన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితో రానున్న రోజుల్లో ఆమె ఆశయాలను కొనసాగిచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య, భీమ్‌గల్ మున్సిపల్ చైర్మన్ కన్నె ప్రేమలత సురేందర్,మండల రజక సంఘం అధ్యక్షుడు ఓరగంటి గంగాధర్, కౌన్సిలర్లు మల్లెల ప్రసాద్,మల్లెల లక్ష్మణ్, జోగినపల్లి సతీష్ గౌడ్, సంఘం సభ్యులు కొండూరు నవీన్,బాలు,గంగాధర్,నరేష్, గంగాధర్ పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రకటించాలి

- **చిట్యాల ఐలమ్మ జయంతి సభలోబీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

**పాలకీడు, విశాలభారతి:** తెలంగాణ సాయుధ పోరాటానికి మార్గదర్శిగా నిలిచిన చాకలి ఐలమ్మను తెలంగాణ తల్లిగా ప్రభుత్వం ప్రకటించాలని బీసీ హక్కులసాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు కొదమగుండ్ల నగేష్ అన్నారు. నేరేడుచర్ల ప్రధాన కూడలిలో చిట్యాల ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం వారు మాట్లాడుతూ చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం సువర్ణ అక్షరాలతో లిఖించాల్సిన మహోన్నత ఉద్యమం అని అట్టి ఉద్యమానికి పురుడు పోసింది చాకలి ఐలమ్మ అని, దొరలు, దేశ్ ముఖ్ లు, జమీందారులకు ఎదురు తిరిగి సంఘం పెట్టి హరిజన, గిరిజన, పేద,మధ్యతరగతి వర్గాల ప్రజలననుసమీకరించి ఉద్యమాల బాట పట్టించి విసునూరు దొర గుండాల గుండెలో దడ పుట్టించిన వీరవనిత అని అన్నారు. కానీ నేటి యువత సమాజంలో రెండు భాగాలుగా చీలిపోయారని ఒక వర్గం యువత నిత్యం డబ్బు సంపాదనలోనే మునిగితేలుతూ తల్లిదండ్రులు సమాజాన్ని పట్టించుకోవడంలేదని, మరొక వర్గం యువత మత్తు పదార్థాలకు బానిసలై గంజాయి, నల్లమందు లాంటి ప్రాణాంతక మాదక ద్రవ్యాలను వాడుతూ సమాజానికి చీడ లాగా తయారయ్యారని అన్నారు. అందువల్ల నేటి ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయ వాదులు, లౌకికవాదులు సమాజాన్ని సక్రమమైన మార్గంలో పెట్టాల్సిన బాధ్యత కలిగి ఉన్నందున చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ఒక నూతన సమాజం నిర్మించేందుకు ముందుకు రావాలని వారు అన్నారు. కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ప్రధాన కార్యదర్శి కొమ్రరాజు వెంకట్,నేతృత్వం వహించగా బి ఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు, రాపోలు నవీన్, మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి,పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి, బెల్లంకొండ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటుగా క్రీడల్లో, సాంస్కృతిక రంగాల్లో రాణించాలి

- **రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి**



**వనపర్తి, విశాల భారతి :** జిల్లాలోని యువతను విద్యతో పాటు అన్నిరంగాల్లో నైపుణ్యాభివృద్ధి సాధించేందుకు తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నా రెడ్డి అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో గురువారం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లాలోని 15 నుండి 29 సంవత్సరాల వయసు కలిగిన యువతకు సాంస్కృతిక, జానపద నృత్యం, జానపద గీతాపన, వ్యాస రచన, చిత్ర లేఖనం, ఉపన్యాస, కవిత్వం వంటి రంగాల్లో పోటీలు నిర్వహించి మొదటి, ద్వితీయ స్థానంలో వచ్చిన కళాకారులకు బహుమతులు ఇవ్వడంతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. ఈ సందర్భంగా స్వామి వివేకానందుని చిత్ర పటానికి పూల మాలతో నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు వీర నారి చాకలి ఐలమ్మ జయంతి ఉన్నదని మహిళలు ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాల లో సైతం రాణించాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకొనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కళల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారం, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, పి.ఈ.టి. సురేందర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి రాజేంద్ర ప్రసాద్, జిల్లా సీనియర్ కళాకారుడు డప్పు స్వామి విద్యార్థులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రధాత

- **రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి**

**వనపర్తి, విశాల భారతి::** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప స్ఫూర్తి ప్రదాత అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా జి. చిన్నా రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని గురువారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళుల్పించారు. ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ.. నిజాం సర్కారు కాలంలో చాకలి ఐలమ్మ కౌలుకు భూమి తీసుకొని పండించిన పంటకు అన్యాయంగా శిస్తు అని చెప్పి దోచుకువెళుతుంటే మహిళ అయినప్పటికీని వెరవకుండా అన్యాయానికి ఎదురొడ్డి పోరాడిందని ఆమెతో పాటు చుట్టూపక్కల గ్రామాల ప్రజలతో కలిసి ఒక ఉద్యమమే నడిపిందని గుర్తు చేశారు. అందుకే ఆమెను వీర నారి ఐలమ్మ అని పిలుచుకుంటాము అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, బి.సి. సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి బి. సుబ్బారెడ్డి, రాచల యుగందర్ గౌడ్ బి.సి పొలిటికల్ JAC చైర్మెన్, కోళ్ళ వెంకటేష్ దళిత నాయకులు, రజక సంఘ నాయకులుతెనేటి. ఆంజనేయులు, తదితరులు నివాళులు అర్పించారు.



# చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

- **రజక సంఘం నాయకులు పూసపెల్లి యాదగిరి**

**తుంగతుర్తి, విశాలభారతి:** వీర వనిత మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత దొరలకు పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని రజక సంఘం నాయకుడు పూసపెల్లి యాదగిరి అన్నారు. గురువారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చాకలి బండాను స్ఫూర్తిగా తీసుకొని నిజానికి వ్యతిరేకంగా ఐలమ్మ పోరాడిందని తెలిపారు నిజాం తొత్తులను గ్రామాల నుండి పారద్రోలిన వీర వనిత అని అన్నారు హైదరాబాదులోని మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు అక్కినపల్లి రాములు, పూసపెల్లి శ్రీనివాస్, మడిపెద్ది నవీన్, పూస పెల్లి అంజి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాజీ పడితే ఇద్దరు గెలిచినట్లే

- **పగ ప్రతీకారాలతో సాధించేది ఏమీ ఉండదు**
- **ఏడుల్ల బయ్యారం ఎస్సై రాజకుమార్**



పినపాక, విశాలభారతి: పగ, ప్రతీకారాలతో సాధించేది ఏమి ఉండదని రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లే నని ఏడుల్ల బయ్యారం ఎస్సై రాజకుమార్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు. తెలంగాణ లోక్ అదాలత్, తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీస్ ను సద్వినియోగం చేసుకోవాలని న్యాయస్థానంలో న్యాయం జరుగుతుందని వివరించారు. ఇది తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ వివాద పరిష్కార, యంత్రాంగాన్ని అందించే స్వయంప్రతిపత్త సంస్థ అని చెప్పారు. లోక్ అదాలత్ రాష్ట్రం, హైకోర్టు, జిల్లా, తాలూకా జాతీయంతో సహా అన్ని స్థాయిలలో కేసులను పరిష్కరించగలదు అని అన్నారు. లోక్ అదాలత్ సివిల్ కేసులు, వివాహ వివాదాలు, భూవివాదాలు, ఆస్తి వివాదాలు, కార్మిక వివాదాలు, క్రిమినల్ కేసులు కూడా పరిష్కరించగలదు అని తెలిపారు. అదాలత్లో కేసులు పరిష్కారం అయితే, దావా దాఖలు చేసేటప్పుడు, పిటిషనర్ వారి చెల్లించిన కోర్టు రుసుమును వాపసు పొందవచ్చు అని చెప్పారు.

# పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక ఐలమ్మ

- **పాల్గొన్న మాజి మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి...**



**వేల్పూర్ విశాలభారతి** చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వేల్పూర్ మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి మాజి మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను,పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి అని తెలిపారు.ఆమె పోరాటాలను స్ఫూర్తిగా తీసుకుని కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని కొనసాగించి ఆనాడు మనపై పెత్తనం చేస్తున్న ఆంధ్రపాలకులను ఎదిరించి తెలంగాణ రాష్ట్రాన్ని సాదించామన్నారు.ఇకముందు కూడా ఆమె పోరాట స్ఫూర్తిని తీసుకొని ప్రజల పక్షాన పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# దోమలు పుట్టకూడదు దోమలు కుట్టకూడదు

- **దోమల నివారణకు ప్రత్యేక బృందంతో ఇండోర్ రెసిడ్యూల్ స్ప్రేయింగ్**
- **పినపాక వైద్యురాలు దుర్గాభవాని**

**పినపాక, విశాలభారతి :** పినపాక ఆరోగ్య కేంద్రపరిధిలోని గోపాలరావుపేట గ్రామంలో, గురువారం డాక్టర్ దుర్గ భవాని ఆధ్వర్యంలో మలేరియా దోమల నివారణ కు దోమల మందుని ప్రతి ఇంటిలో వైద్య సిబ్బంది పిచికారి చేశారు. ఈ సందర్భంగా పినపాక వైద్యాధికారురాలు దుర్గభవాని మాట్లాడుతూ ఈ సీజన్ లో మలేరియా దోమలు ప్రభల కుండా ఇండోర్ రెసిడ్యూల్ స్ప్రేయింగ్ (ఐ ఆర్ ఎస్) పిచికారి చేస్తున్నాము అని చెప్పారు. మలేరియా, డెంగ్యూ జ్వరాలు పట్ల గ్రామస్తులు జాగ్రత్తలు వహించాలన్నారు. ఇంటి లోపల గోడలపై పిచికారీ చేసే దోమల మందు సింజెంట ఐకాన్ క్రిమి సంహారక మందు వల్ల ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగవని, ఈ మందు ద్వారా ఇంట్లోకి దోమలు రాకుండా నివారించవచ్చన్నారు. మందు పిచికారి చేసిన ప్రదేశాలలో నీటితో కడగడం వంటివి చేయడం ద్వారా మందు ప్రభావం తగ్గుతుందని తెలిపారు. దోమతెరలు వాడాలని చెప్పారు, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత దోమల నివారణకు దోహద పడుతుందని ఆమె అన్నారు. ప్రజల గృహాలలో ఉన్ననీటి నిల్వలను అంటే పూల కుండీలు, నీటి పాత్రలు, చెట్ల ఆకులు, టైర్లు, ఇతర డంప్ చేయబడిన వ్యర్థ పదార్థాలు, కూలర్లలో నిల్వ ఉన్న నీటిని తీసివేయడంతో పాటు నిత్యం శుభ్రంగా ఉంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# దొరలను గడగడలాడించిన వీర వనిత చాకలి ఐలమ్మ

**పాలకీడు, విశాలభారతి:** చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పాలకీడు మండల కేంద్రంలో ఉన్న ఐలమ్మ విగ్రహానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొరల ఆగడాలకు రజాకార్ల అకృత్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం విదేయోచితమైన పోరాటం నిర్వహించిన గొప్ప వీరనారి చాకలి ఐలమ్మ అని ఆయన కొనియాడారు దాని ఫలితంగా నాలుగు లక్షల ఎకరాల భూమిని పంపిణీ జరిగిందని ఆయన అన్నారు. ఆమె విరోచితమైన పోరాట స్ఫూర్తి స్ఫూర్తితో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టిష్, కొండ ఎల్లయ్య,బీసీ సంఘం నాయకులు కొండా శ్రీను,బ్రహ్మాచారి రజక సంఘం నాయకులు పొదిల సైదులు, వెంకన్న,వెంకయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




# సస్పెండ్ చేసిన ఎంపీడీవో, కార్యదర్శులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

- **మరిపెడ ఎంపీఓ సోమ్లాల్**

**మరిపెడ, విశాలభారతి:** గ్రామ పంచాయతీలకు కొన్ని నెలలుగా నిధులు లేమితో కార్యదర్శులు ఇబ్బందులకు గురవుతున్నప్పటికి గ్రామ పంచాయతీలలో ఎలాంటి సమస్యలు లేకుండా కార్యదర్శులు సొంత జీతాలతో పనులు చేస్తున్నారు అని ఎంపివో పేర్కొన్నారు. అయినప్పటికీ నల్గొండ జిల్లాలో అకారణంగా సస్పెండ్ చేయబడిన ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులకు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మరిపెడ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరవ్వడం జరిగింది. కావున సస్పెండ్ చేయబడిన ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులను వెంటనే జిల్లా కలెక్టర్ గారు విధుల్లోకి తీసుకోవాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాం. నిరసన తెలిపిన కార్యదర్శులు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నరేష్, మండల ప్రధాన కార్యదర్శి రామోజీ, సుమలత, దశరథ్ ,అశోక్, శ్రీను, సరిత, ఇతరులు పాల్గొన్నారు.

# వరద సహాయంగా కేంద్రం పదివేల కోట్లు కేటాయించాలి

▶ సిపిఐ రైతు సంఘం డిమాండ్

**పాలకీడు, విశాలభారతి:** ఇటీవల తెలంగాణలో కురిసిన వరదల వల్ల నష్టపోయిన రైతాంగానికి పరిహారం ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం 10,000 కోట్లు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఇటీవల తెలంగాణలో సంభవించిన వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని, ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ ఖమ్మం వరంగల్ జిల్లాలు అతలా కుతలమై పోయాయని, ఊర్లకు ఊర్లే వరదల్లో చిక్కు



కొని అల్లాడిపోయాయని, వేలాది ఎకరాల్లో పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని అన్నారు. రోడ్లు కొట్టుకుపోయాయని బ్రిడ్జిలు, వంతెనలు తెగిపోయాయని చెరువులు, కుంటలు తెగిపోయి జల ప్రళయం సంభవించిందని, వాటన్నింటిని పునరుద్ధరించాలంటే కేంద్రం తనవంతుగా పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.
వరదల్లో నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని, పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్ల నిర్మాణానికి 50 వేల రూపాయలు కేటాయించాలని, ఇండ్లు పూర్తిగా దెబ్బతిన్నవారికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని, అనేకమంది పాడి పశువులను మేకలను, గొర్రెలను కోల్పోయారని వారందరికీ నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల సిపిఐ యల్లబోయిన సింహాద్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస రెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ లక్ష్మి, ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్మరాజు వెంకట్ ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కొండా అంజయ్య, అంబటి అంజి, పద్మ వెంకటమ్మ పాల్గొన్నారు.

## సత్య శోదక్ సమాజ్ స్ఫూర్తితో కులనిర్మూలనకై ఉద్యమిద్దాం

▶ సీపీఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసి



**మహబూబాబాద్, విశాలభారతి:** మహాత్మా జ్యోతి బాపూలే స్థాపించిన సత్యశోదక్ సమాజ్ 152 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కేసముద్రము పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని కుల వ్యవస్థ కేవలం భారతదేశం లోనే ఉందన్నారు.77 సం,, రాల అధికార మార్పిడి తర్వాత కూడా దేశంలో కుల అణిచివేత, అంటరానితనం, కుల హత్యలు జరగడం సిగ్గుచేటు అన్నారు. కులం అనే రక్కసి మనుషుల మధ్య వైషమ్యాలను సృష్టిస్తూ వివక్ష, అంటరానితనం, అత్యాకాండ, అత్యాచారాలకు గురి చేస్తుందన్నారు. ఒకపక్క దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందుతున్నప్పటికీ మతం పేరుతో మనిషిని మనిషే చంపుతున్న దౌర్భాగ్యపరిస్థితి ప్రస్తుత సమాజం నెలకొంది అన్నారు. కుల వ్యవస్థ క్రీస్తుపూర్వం 3,500 సంవత్సరాల చరిత్ర ఉందని అన్నారు, అది నేడు రాజకీయ నాయకులకు ఓట్లు దండుకునేందుకు ఆయుధమైందన్నారు. దేశంలో లక్షకు పైగా కులాలు ఉప కులాలు ఉన్నాయని మధ్యయుగాల కాలంలోనే కుల వివక్షత వ్యతిరేకంగా వేమన, తుకారం, కబీర్, నానక్ తోపాటు ఎన్నో సంస్కరణోద్యమాలు జరిగాయన్నారు. కార్యక్రమంలో పార్టీ కేసముద్రం మండల కార్యదర్శి కామ్రేడ్ అన్నారపు హనుమంతు మండల నాయకులు పిన్నోజు చంద్రమౌళి సజ్జన సరస్వతి అరుణోదయ సంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కుక్కమూడి యాకయ్య, బట్టు, వెంకన్న, పట్టణ నాయకులు బద్రి, మంగమ్మ, పాష ,వెంకన్న, సంతోష్ ,వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## సీత్య తండా పోషణ మాసం

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండలం సీత్య తండా మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పోషణ మాసం సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు ఐసిడిసి సూపర్వైజర్ బి.సావిత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీమంతాలు చేసిన తదనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి గర్భిణీ మంచి పోషక ఆహారం తీసుకోవాలి అంగన్వాడి సేవలు ఉపయోగించుకోవాలి, ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వడం కోసం పోషకాలతో కూడిన ఆహారం సీజనల్ దొరికే పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు పాలు తీసుకోవాలని వివరించారు. గర్భధారణ సమయంలో గర్భిణి ప్రతి నెల ఒక కిలో బరువు పెరగాలి, ప్రతి గర్భిణీ రోజు ఒక గంట తప్పనిసరిగా విశ్రాంతి తీసుకోవాలి. బాలింతలు అంగన్వాడీలోని భోజనం తప్పక చేయాలని, తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు బి.గంగమ్మ, ఎన్.యాదమ్మ, జి.సానమ్మ, జి. రామతార, ఏం.కనకలక్ష్మి, ఎస్. కల్పన, జి.రజిత, ఏం.కనక లక్ష్మి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## ర్యాంకులు సాధించిన బాలికలకు సన్మానం

▶ లావుడియా అనిల్ చౌహాన్

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండల కేంద్రంలోని కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 10వ తరగతి లో 10 జిపిఎ కు,9.0 జిపిఎ మార్కులు సంపాదించిన విద్యార్థినిలను పల్నాటి సుకన్యను సేవాలాల్ విద్యార్థి సేన జనగామ జిల్లా అధ్యక్షుడు లావుడియా అనిల్ చౌహాన్ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓ సుకన్య, ఉపాధ్యాయుల బృందం,వికలాంగుల హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామి నాయక్,రాజు నాయక్,తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ డీలర్ల కార్యవర్గం ఎన్నిక

**ఆర్మూర్, విశాల భారతి** ఆర్మూర్ మండలంలోని 27రేషన్ షాప్ యజమానులు గురువారం నూతన రేషన్ డీలర్ కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా అబ్దుల్ అజీం, కార్యదర్శిగా కామని నరేష్, కోశాధికారిగా పిప్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అబ్దుల్ అజీమ్ మాట్లాడుతూ రేషన్ డీలర్లకు ఎలాంటి సమస్యలు ఉన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. నూతన అధ్యక్షుడి గా ఎన్నుకునందుకు ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మార్వో గజానన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపి, స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో డీలర్లు బొడ్డు రమేష్, వెంకన్న, గుండెం రమేష్, కిషన్, హర్షద్,ఆశన్న, మగ్గిడి నర్సయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రెజరీల ద్వారా బిల్లులు చెల్లించాలి

▶ శ్రీనివాస్ కట్ట రవీంద్రా చారి



**సైదాపూర్, విశాల భారతి** సైదాపూర్ఈ కుబేర్ ద్వారా కాకుండా ట్రెజరీల ద్వారా బిల్లులు చెల్లించాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్ కట్ట రవీంద్రా చారి అన్నారు. మండలంలోని ఎక్లాస్పూర్ సోమవారం వెన్నంపల్లి వెంకపల్లి సైదాపూర్ దుద్దెనపల్లి వెంకటేశ్వర పల్లి ఆకునూర్ పాఠశాలలో గురువారం ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ కట్ట రవీంద్రాచారి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులకు 4వేల కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని అన్నారు. అప్ గ్రేడ్ కాకుండా మిగిలిన భాషా పండితులు పిఈటి పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని అన్నారు. ప్రభుత్వ విధానాలు ఉద్యోగులకు అనుకూలంగా ఉండాలి కానీ వ్యతిరేకంగా ఉండకూడదని అన్నారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి రాము మధు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అనిల్ ఈరవత్రి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు

**బాల్కొండ, విశాల భారతి** భీమ్‌గల్ పట్టణ కేంద్రంలోని ఎల్జె గార్డెన్ లో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు నాగేంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. చైర్మన్ అనిల్ ఈరవత్రి జన్మదినం సందర్భంగా నాగేంద్రబాబు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 85 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్ లో ఆయన ఉన్నత శిఖరాలను చేరుకోవాలని,ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రెడ్ క్రాస్ సొసైటీ వారికి,రక్తదానం చేసిన యువకులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమ్‌గల్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బద్దం అవినాష్,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు శ్యామ్ రాజ్ ,సుంకరి సురేష్, నితీష్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దొనకంటి రాజేష్, బాల్కొండ నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీరాం రవి, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అజయ్,మనోజ్, అజయ్,రఘు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బాబాపూర్ లో పోషణ మాసం కార్యక్రమం



**బాల్కొండ, విశాల భారతి:** భీమ్‌గల్ మండలం బాబాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తక్కువ ఖర్చులో ఎక్కువ పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు ఆకుకూరలు, పండ్లు గర్భవతులు, బాలింతలు,పిల్లలు తప్పనిసరిగా తీసుకోవాలని దాని వల్ల అనేక వ్యాధుల నుండి రక్షణ కలుగుతుందని అంగన్వాడి టీచర్లు సుమిత్ర,సుమలత, షహన సుల్తాన తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారం బాలింత, పిల్లలు, గర్భిణీ స్త్రీలు నిత్యం తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి పాఠశాల పిల్లల పెరుగుదల, ఆరోగ్యం కొరకు అందిస్తున్న గుడ్లు, బాలమృతం, పాలు నిత్యం పిల్లలకు అందించాలని అన్నారు. పోషణ మాసంలో భాగంగా అంగన్వాడీ పిల్లల తల్లులు బాలమృతంతో వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసే వంటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో తల్లులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇలాంటి ఆహారాన్ని తయారు చేసి రోజు పిల్లలకు తినిపించాలని అన్నారు. అనంతరం పోషణ మాసం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు శారద, రాధిక పిల్లల తల్లులు పాల్గొన్నారు.



## నేటి యువతకు పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ

**భీమదేవరపల్లి, విశాల భారతి** నేటి యువతకు పోరాట స్ఫూర్తి చాకలి (చిట్యాల) ఐలమ్మ అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నక్క సునీల్ అన్నారు. ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని ముల్కనూర్ చౌరస్తాలో గురువారం ఐలమ్మ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తికి తెలంగాణ పోరాట స్ఫూరి ని ప్రపంచానికి చాటిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి, రేణికుంట్ల బిక్షపతి,అదరి శ్రీనివాస్, రమేష్, కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్యాంసుందర్రావుకు ఉత్తమ బ్రీడర్ సీడ్ ఫార్మర్ అవార్డు

**భీమదేవరపల్లి, విశాల భారతి** ఉత్తమ బ్రీడర్ సీడ్ ఫార్మర్ అవార్డు మండలంలోని ముల్కనూర్ సహకార సంఘం సభ్యుడు గుజ్జ శ్యాంసుందర్రావు అందుకున్నారు. హైదరాబాద్ లోని కే ఎల్ ఎన్ ప్రసాద్ ఆడిటోరియంలో గురువారం సీడ్స్ మెన్ అసోసియేషన్ 29వ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఎనిమిది సంవత్సరాల నుండి బ్రీడర్ సీడ్ ని ప్రొడక్షన్ చేస్తూ, సొసైటీ కి నాణ్యమైన బ్రీడర్ సీడ్ ని అందించినందుకు సీడ్స్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు శాలువతో సత్కరించి అవార్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ వ్యవసాయ అధికారులు సంఘ శ్రీనివాస్, బోయినపల్లి స్వామి రావు పాల్గొన్నారు.



## రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం

**భీమదేవరపల్లి, విశాల భారతి** ఎల్కతుర్తిసిద్దిపేట జాతీయ రహదారి విస్తరణ పనులు నాసికరంగా చేపడుతున్నారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని కొత్తపల్లి రోడ్డుపై గురువారం సిపిఐ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు నూతనంగా నిర్మాణం చేపడుతున్న రహదారి ప్రారంభానికి ముందే ధ్వంసం అవుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. సంబంధిత అధికారులు పర్యవేక్షించక పోవడంతో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలిస్తూ పనులు కొనసాగిస్తున్నారు. వెంటనే నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలం నుండి అధిక లోడుతో వెళ్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అదరి శ్రీనివాస్, కార్యదర్శులు బిక్షపతి, రాములు, లక్ష్మణ్, కరుణాకర్, లింగారెడ్డి, రమాదేవి, వెంకటరమణ, రవి, తిరుపతి, కృష్ణారెడ్డి, కుమారస్వామి, రాజకుమార్, సంజీవరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క జార్జిరెడ్డి

**సూర్యాపేట, విశాల భారతి** భారత విద్యార్థి ఉద్యమాలకు పిడిఎస్యు దిక్సూచిలా నిలిచిందని, పిడిఎస్యు చరిత్ర అంతా పోరాటలమయం అని పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు. గురువారం పిడిఎస్యు 50 వసంతాల స్వర్ణోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60ఫీట్ల రోడ్డు నుండి కొత్త బస్టాండ్ మీదుగా మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వరకు భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ 50 ఏళ్లలో విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ, విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్య సాధన, సమసమాజ స్థాపనే ధ్యేయంగా పిడిఎస్యు పోరాడుతుందని అన్నారు. నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల ప్రేరణతో, కత్తుల వంతెన పై నెత్తుటి కవాతు చేసిన పి.డి. ఎస్.యు. 50 యేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎందరో విద్యార్థి రత్నాలైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, రంగవల్లి, చేరాలు, రమణయ్య, సాంబయ్య, వీరారెడ్డి, రియాజ్ లు తమ వేడి నెత్తురును ధార పోశారని గుర్తు చేశారు. పిడియస్యూ ఆవిర్భావం నాటినుండి అధిక ధరలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా, ఆశ్రిత పక్షపాతం, అవినీతికి వ్యతిరేకంగా, కుల వివక్షత, మతోన్మాదానికి వ్యతిరేకంగా, మహిళలపై దాడులు, సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై, పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ కై, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేపట్టిందని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, సంఘటితంగా ఉద్యమించాలని అన్నారు. ఈ క్రమంలో 50ఏళ్ల తర్వాత కూడా భవిష్యత్ తరాలకు మరింత ఉత్తేజాన్ని కలిగిస్తూ పిడి ఎస్ యు పోరాటాలు చేస్తుంది అన్నారు. ఈ నెల 30న హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే పిడిఎస్యు 50 ఏళ్ల స్వర్ణోత్సవ సభలో విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు పూర్వ జిల్లా నాయకులు పిడమర్తి లింగయ్య, జిల్లా నాయకులు విజయ్, వినయ్, రాజు, మహిత, లత, రేణుక, మోహన్, శంకర్,రవి తదితరులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 27న విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయండి

▶ ధనియాకుల శ్రీకాంత్ వర్మ

**సూర్యాపేట, విశాల భారతి** సెప్టెంబర్ 27 (శుక్రవారం )నాడు విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ తలపెట్టిన విద్యార్థి మహాగర్జన చలో హైదరాబాద్ కార్యక్రమంను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్వీ డిగ్రీ కళాశాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగే విద్యార్థి మహా గర్జనకు వేలాది మంది విద్యార్థులు తరలిరావాలని కోరారు. ప్రభుత్వాలు మారినా విద్యార్థుల గోడు పాలకులకు పట్టట్లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బలహీన వర్గాల విద్యార్థులకు ఇవ్వాల్సిన 8 వేల కోట్ల రూపాయల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయన్నారు. బకాయిల వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు మరియు సంక్షేమ వసతి గృహాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయన్నా రు. వాటికి పక్క భవనాలను ఏర్పాటు చేయాలని, సంక్షేమ హాస్టళ్లకు పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలన్నారు. రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీల కు రెగ్యులర్ వీసీ లను నియమించాలని కోరారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక వేలాది విద్యార్థులు నష్టపోతున్నారని, సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పౌష్టికాహారం అందిస్తున్నామన్న ప్రభుత్వాలు ఈరోజు విద్యార్థులకు నాసిరకం భోజనాలు అందిస్తున్నాయి, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని నిధులు పెంచాలి, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాణోత్ వినోద్ కుమార్, ఉపాధ్యక్షుడు అక్కినేపల్లి వినయ్, శ్రవణ్, మనోజ్, దినేష్, వీరబాబు, గాయత్రి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# ఎక్సైజ్ సూపరింటెండెంట్ పై చర్యలు తీసుకోవాలి

▸ **రాచాల యుగంధర్ గౌడ్**

**వనపర్తి, విశాల భారతి::** ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. గురువారం కలెక్టర్ ఆదర్శ సురభిని కలెక్టరేట్ లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ గత మూడు నెలల నుంచి కార్యాలయానికి రాకుండా, విధులకు హాజరుకాకుండా ఇంటి దగ్గరికే హాజరు రిజిస్టర్, ఫైల్స్ తెప్పించుకొని సంతకాలు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ జీతం తీసుకుంటున్నాడని అన్నారు. జిల్లా ఎక్సైజ్ కార్యాలయం కూడా కలెక్టరేట్ సముదాయం లోనే ఉందని, ఏ అధికారి వస్తున్నాడో?... ఏ అధికారి రావడం లేదో? చూసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్ పై ఉందన్నారు. కల్లు లైసెన్స్ దారులను, వైన్ షాప్ యజమానులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా ఉద్యోగులను సైతం వేధిస్తున్నట్లు ప్రభువినయ్ పై ఆరోపణలు ఉన్నాయన్నారు. సూపరింటెండెంట్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకొని, ప్రజలకు అందుబాటులో ఉండే అధికారిని నియమించాలని కోరారు. జిల్లా ఎక్సైజ్ అధికారుల తీరుపై మంత్రి జూపల్లి కృష్ణారావుని, ఎక్సైజ్ కమిషనర్ ని కలిసి ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శివ గౌడ్ , గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మనోధైర్యంగా ఉండటానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయి

▸ **ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి**

**బాల్కొండ, విశాల భారతి** క్రీడలు అనేవి కేవలం ఫిట్‌నెస్ కోసమే కాదు, జీవితంలో మనకు ఎదురుదెబ్బలు తగిలినప్పుడు వాటిని తట్టుకొని నిబ్బరంగా మనోధైర్యంగా ఉండటానికి ఉపయోగపడతాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఎస్జీఎఫ్ మండల అంతర్ పాఠశాల క్రీడోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ అంతర్ పాఠశాల క్రీడా పోటీలు రాష్ట్ర స్థాయి పోటీలలాగా గొప్పగా ప్రారభించుకోవడం అభినందనీయమన్నారు. ఇంట్లో పండుగ లాగా ఈ క్రీడోత్సవాలను జరుపడానికి కృషి చేసిన అన్ని పాఠశాలల ఉపాధ్యాయ బృందం, పిఈటి బృందానికి, సహకరించిన గ్రామాభివృద్ధి కమిటీ, మండల ప్రజలకు అభినందనలు తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడల్లో రాణించి రాష్ట్ర, దేశ స్థాయిలో ఆడిన వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. రాజ్ కుమార్,మల్లేష్ లాంటి క్రీడా ప్రేమికులు ఉండటం వల్లనే ఇంకా క్రీడలు గొప్పగా నిర్వహిస్తున్నారు. క్రీడలు సజీవంగా ఉండటానికి మీ కృషి ఇలాగే ఉండాలని అన్నారు.వ్యాపారవేత్త దయానంద రెడ్డి దాతృత్వానికి అవధులు లేవన్నారు. ఆయన జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా బాల్కొండ నియోజకవర్గంలో పాఠశాలలకు అవసరమైన డెస్క్ బెంచ్ లు, స్పోర్ట్స్ డ్రెస్లు,స్పోర్ట్స్ మెటీరియల్, కంప్యూటర్ లు ఇలా ఇస్తూనే ఉన్నారని అన్నారు. ఇనాయత్ నగర్, అమీర్ నగర్ పాఠశాలలకు అవసరమైన డ్రెస్ లు స్పోర్ట్స్ మెటీరియల్ ఆయన ద్వారా అందజేయడానికి కృషి చేస్తానన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, అన్నింటిని సమానంగా తీసుకోవాలని, అప్పుడే స్పోర్టింగ్ స్పిరిట్ విద్యార్థుల్లో అలవడుతుందన్నారు. తల్లి దండ్రులు కూడా మీ పిల్లలను చదువుల్లోనే కాకుండా క్రీడల్లో కూడా ప్రోత్సహించాలని కోరారు.



# ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన గడ్డం మంజుల

▸ **సన్మానించిన ఆదివాసి టీచర్ అసోసియేషన్**

**కరకగూడెం, విశాలభారతి:** జిల్లా పరిషత్ పాఠశాల కరకగూడెలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న గడ్డం మంజుల కరకగూడెం మండల విద్యాశాఖ అధికారిగా భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు విద్యా అందేలా చూస్తనని అన్నారు. అలాగే ఉపాధ్యాయులు అందరు సమయానికి పాఠశాలకు హాజరై విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.జిల్లాలు, మండలాలు ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా మండాలనికి ఎంఈఓని నియమించటం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ కరకగూడెం మండలం శాఖ తరపున సన్మానించారు.ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు మలకం కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి పోలబోయిన మోహన్ రావు, కొమరం అశోక్ కుమార్, జిమ్మ వెంకటేశ్వర్లు, మైపతి తిరుమలరావు, మహిళా సభ్యురాలు ఏడుళ్ళ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో భాషా సామర్థ్యాలు పెంపొందించాలి

▸ **జిల్లా విద్యాధికారి సిహెచ్ వి ఎస్ జనార్దన్ రావు**



**సైదాపూర్, విశాల భారతి** పాఠశాలలో విద్యార్థుల భాషా సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ వివిఎస్ జనార్దన్ రావు అన్నారు. బుధవారం ఎమ్మార్సీ సైదాపూర్ కార్యాలయంలో జరిగిన ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పిల్లల్లో అంతర్లీనంగా ఉన్న ప్రతిభను గుర్తించి విద్యార్థులు అన్ని రంగాలలో ఎదిగేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షకు విద్యార్థులు అందరిని సంసిద్ధులను చేయాలని ప్రతి పాఠశాలలో విధిగా లైబ్రరీ పీరియడ్ నిర్వహించాలని ఎఫ్ ఎల్ ఎన్, లిప్ కార్యక్రమాలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మండలాధికారులు పర్యవేక్షించి పిల్లల అభ్యసనా సామర్థ్యాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం అన్ని పాఠశాలల్లో అమలు చేసి విజయవంతం చేయాలన్నారు. అనంతరం పాఠశాలల వారీగా సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కే శ్రీనివాస్ రెడ్డి, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి కటారవీంద్ర చారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్ ప్రభాకర్ రెడ్డి, పి దేవేందర్ రెడ్డి, ఎల్ సత్యనారాయణ, శ్రీనివాస్ మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, MIS వరలక్ష్మి, సి ఆర్ పి లు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

▸ **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట, విశాలభారతి** చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని ప్రతి ఒక్కరూ అమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని, భూమికోసం, భుక్తి కోసం పోరాటం చేసిన మహా నాయకురాలని ప్రజలు పడుతున్న ఇబ్బందులను, వెట్టిచాకిరిని చూసి చలించిపోయారని, ప్రజలందరికి స్వేచ్ఛ కోసం, భూమి కోసం, విముక్తి కోసం పోరాడిన వీరవనిత అని కలెక్టర్ కొనియాడారు. ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేసి రాబోవు తరానికి గొప్ప అభివృద్ధిని అందించి వారు అసువులు బాపారని కలెక్టర్ తెలిపారు. ఆమె పోరాట స్ఫూర్తిని నేటి తరం పునికిపుచ్చుకోవాలని, ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహిస్తుందన్నారు. గడిలో గడ్డి మొలవాలి అని ధైర్యంగా ఎదురించిన మహిళ చాకలి ఐలమ్మ అని, చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మనందరం ముందు సాగాలని ఎమ్మెల్యే తెలిపారు. గత పాలకులు చాకలి ఐలమ్మ పోరాటాన్ని చేసిన త్యాగాన్ని మరిచారని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మహిళలు, ప్రజల విన్నపం మేరకు హైదరాబాదులోని కోటీలో ఉన్న మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ మహిళ యూనివర్సిటీగా పేరు పెట్టారని పోరాట యోధురాలు పుట్టిన గడ్డ నల్గొండ జిల్లా అని దొరలపై పోరాడి గడిల ను గడగడ లాడించిందని, బాంచన్ నీ కాలుముక్త అన్న జనం చేత, బంధుకు పట్టించిందని, చదువు ఉంటేనే జ్ఞానం ఉంటుందని అక్కడే పోరాటం పుడుతుందని, నవ సమాజం కోసం పోరాడి గెలిచిన మహిళ చాకలి ఐలమ్మని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ విగ్రహాన్ని తుంగతుర్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి డిటిడిఓ శంకర్, ఎస్సీ అభివృద్ధి అధికారి లత, టీఎన్జీవోస్ సెక్రటరీ దున్న శ్యామ్, సట్టు నాగయ్య, చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా అధ్యక్షులు బి. ఉపేందర్ ,రజక సంఘం అధ్యక్షులు గుండారపు శ్రీను, రజక సంఘం అధ్యక్షులు మాచర్ల అచ్చయ్య, రజక ఎంప్లాయిస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్, రజక ఎంప్లాయిస్ జిల్లా ప్రెసిడెంట్ రావులకోటయ్య, ఏ చంద్రయ్య, ఏ పద్మ, కోడూరు నిర్మల, బుత్త రాజు శైలజ ,జి శివ, జై సైదులు ఎంప్లాయిస్ టౌన్ ప్రెసిడెంట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పై ప్రభుత్వానికి ప్రతిపాదనలు



**వనపర్తి, విశాల భారతి::** రాష్ట్ర ప్రభుత్వ సూచనలు, నియమ నిబంధనల మేరకు వనపర్తి జిల్లాలో రెండు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నెలకొల్పనున్నన్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలక్టర్ అధ్యక్షతన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కమిటీ సమావేశమై జిల్లాలో ఎన్ని అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లు ఏర్పాటు చేయాలి, వాటిలో ఏ ఏ ప్రాంతాలను కలపాలి అనేది కమిటీలో చర్చించారు. వనపర్తి, కొత్తకోట, పెబ్బేరు కలిపి ఒక అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, ఆత్మకూరు, అమర్చింత కలిపి రెండో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలుగా ఏర్పాటు చేసేందుకు కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ మున్సిపల్ ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల ఉన్న రెవెన్యూ గ్రామాలు, లే అవుట్ లు ఎక్కువగా ఏర్పడి అభివృద్ధి చెందనున్న రెవెన్యూ గ్రామాలను అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లో కలపనున్నట్లు తెలిపారు. జిల్లాలో రెండు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లు ఏర్పాటు చేసి ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి.పి. ఒ సురేష్, మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారి, డి.ఎల్.పి. ఒ తదితరులు పాల్గొన్నారు.



# డ్యూటీ సర్వే వేతనాలు తక్షణమే ఇవ్వాలి

▸ **సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు**

**మణుగూరు, విశాలభారతి :** బిఎల్వోలుగా డ్యూటీలు చేస్తున్నటువంటి ఆఫీసర్స్ కి డ్యూటీలు, సర్వే చేసినటువంటి వారికి జీతాలు ఇవ్వడం లేదని ఇందుకు నిరసనగా మణుగూరు స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు గురువారం బిఎల్వోలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ బిఎల్ఓ ఆఫీసర్ తో సర్వేలు నిర్వహిస్తూ పనిచేయిస్తున్నారన్నారు. కాని వారికి అవసరమైనటువంటి ట్యాబులు సర్వే నిర్వహించినందుకు డబ్బులు ఎలక్షన్ నిర్వహణలో ఇవ్వాల్సిన డబ్బులు కూడా నేటికి అందలేదని ఇది దారుణమని ఇప్పటికైనా తక్షణమే వారికి లాప్టాపులు డబ్బులు అందించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు మల్లీశ్వరి, కే సుజాత, శ్యామల, కుమారి, రాణి, పాపమ్మ, వేణుగోపాల్, భద్రమ్మ, యశోద, మంగతాయారు, సాట్లపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



**తొర్రూరు, విశాలభారతి:** భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు. స్థానిక తాహసిల్దార్ మరియు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నరసింగారావు మరియు ఎమ్మార్వో జి. శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ గారి 129వ జయంతి వేడుకను అధికారికంగా నిర్వహించారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, గౌరవ అధ్యక్షులు రామలింగంలు సంయుక్తంగా మాట్లాడుతూ వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో, 1895 సెప్టెంబర్ 26 ఓరుగంటి మల్లమ్మ, సాయిలు నాలుగవ సంతానంగా ఐలమ్మ జన్మించిందని, వీరిది వెనుకబడిన కుటుంబం కాబట్టి కులవృత్తి వీరికి జీవనాధారం అని పాలకుర్తి కి చెందిన చిట్యాల నరసయ్యతో బాల్య వివాహం జరిగిందని వీరికి ఐదుగురు కుమారులు ఒక కుమార్తె సంతానం ఉండగా 1940 44 సంవత్సరాల మధ్య కాలంలో విస్నూర్ దేశ్ముఖ్ దొరల, రజాకార్ల అరాచకాలను సవాల్ చేసి వారికి ఎదురు తిరిగి ఎర్ర జెండా పట్టి, మహిళా శక్తిని ప్రపంచానికి చాటిన వీరనారి చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం తొర్రూర్ మండల కార్యదర్శి నిమ్మల సోమయ్య, సంఘం మండల కార్యదర్శి పొడకంటి శేఖర్, సంఘం పట్టణ అధ్యక్షులు చింతల మధు, జిల్లా నాయకులు సైదులు, రవీందర్ మరియు ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

▸ **మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**



**సూర్యాపేట, విశాలభారతి** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 12 వ వార్డు పిల్లలమర్రి కి చెందిన బిఆర్ఎస్ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి వైట్ హౌస్ లో మాజీమంత్రి,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి సమక్షంలో చెరుకుపల్లి వెంకట్ లాల్, చెరుకుపల్లి వెంకన్న, చింతా వెంకన్న, దూరేపల్లి దేవయ్య, చింతకింది వెంకన్న, లంజపల్లి మల్లయ్య లతో పాటు సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ లో చేరినవారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షతులై భారీగా బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, 12 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత వెంకన్న, సంద సైదులు, కోట్ల సైదులు, కోట్ల నవీన్, చేరుకుపల్లి చంద్రశేఖర్, జెర్రిపోతుల నరేందర్, సాడక్, చేరుకుపల్లి బుచ్చిరాములు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడియేషన్ కార్డుల గడువు పొడగింపు



**వేల్పూర్, విశాల భారతి** పత్రికా విలేకరుల అక్రిడియేషన్ కార్డుల పొడిగింపు ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసిందని నిజాంబాద్ టీ డబ్ల్యూ జె అధ్యక్షులు ఎడ్ల సంజీవ్ అన్నారు. ఈ నెల 30వ తేదీన అక్రిడియేషన్ కాలపరిమితి పూర్తి అయ్యేది ఉండగా ప్రభుత్వం డిసెంబర్ 31 వరకు పొడగింపు చేసిందని ఆయన తెలిపారు. కావున పత్రిక సోదరులందరికీ ఇట్టి పొడగింపు లాభదాయకంగా ఉంటుందన్నారు.



# అత్యధికంగా సొసైటీ రైతులకు రుణమాఫీ

▸ **డిసిసిబి డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు**

**తుంగతుర్తి, విశాలాభారతి:** మండలంలోని అన్ని బ్యాంకుల కంటే అత్యధికంగా సొసైటీలో అప్పు తీసుకున్న రైతులకు అందరికీ రుణమాఫీ జరిగిందని డీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు సొసైటీ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహాజన సభలో పాల్గొని మాట్లాడారు. ఈ ఆరు నెలల్లో రూ.32 కోట్ల 33 లక్షల 16 వేల 326ల టర్నోవర్ సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీలో సొసైటీలో 830 మంది రైతులకు గాను రూ.5కోట్ల 8 లక్షలు రుణమాఫీ పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, డీఏపీ అందుబాటులో ఉందని, సొసైటీ ద్వారా డీఏపీ, ఎరువులను కొనుగోలు చేస్తే సొసైటీ బలోపేతం అవుతుందని, కొత్తగా రైతులందరికీ పంట రుణాలు అందించినట్లు తెలిపారు. పాలకవర్గ సభ్యులు రైతులందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ మేరకు రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, యనగందుల రామచంద్రు, భిక్షం రెడ్డి, మజీద్, పులుగుజ్జ యాకయ్య, పెండెం యాదగిరి, చాంప్లా నాయక్, ఈదప్ప, ఎడ్ల మల్లయ్య, రామనర్సమ్మ, పూలమ్మ, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.




# తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రానుంది

▸ **రాములు**

**వనపర్తి, విశాల భారతి::** దశాబ్ద కాలంగా తెలుగుదేశం పార్టీ అధికారం లేకపోయినా కార్యకర్తలు ఎక్కడ కుంగిపోకుండా ఆత్మ స్థైర్యంతో టిడిపి పార్టీ కోసం హోర్నిశలు శ్రమిస్తున్నారని టిడిపి నాగర్ కర్నూల్ మాజీ అధ్యక్షులు అన్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అన్న నినాదంతో స్థాపించిన తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో పూర్వ వైభవం రాబోతుందన్నారు. తెలుగుదేశం పార్టీతోనే అన్ని సామాజిక వర్గాల ప్రజలకు రాజకీయ చైతన్యం కలిగిందన్నారు. తెలంగాణలోని భవిష్యత్తు కార్యచరణ గురించి కార్యకర్తలకు నాయకులకు అభిప్రాయాల దృష్ట తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడి పదవిని దసరా పండగ వరకు నియమించాలని పార్టీ వర్గాలు భావిస్తున్నట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై గళం విప్పేందుకు ముందుకు వస్తామన్నారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, షాకీర్ హుస్సేన్, గోపాలకృష్ణ, హోటల్ బలరాం, బాలయ్య, డి. బాలరాజు, కొత్త గొల్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అగ్నికణం ఐలమ్మ



**సైదాపూర్, విశాల భారతి** సైదాపూర్ మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ ఆవరణలో రజక సంఘం ఆధ్వర్యంలో రజక సంఘం అధ్యక్షులు మునిగంటి సమ్మయ్య ఆధ్వర్యంలో 129వ చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షులు పున్నం శ్రీనివాస్ మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం కొనసాగిన రణములో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని రగిల్చిన అగ్నికణంఎంతో మందికి వీర నారిమణులకు వీరత్వపు గోరుముద్దలు తినిపించి విప్లవ భావాలు పెంపొందించిన నిప్పుల కొలిమి దేశ్ ముఖుల, దొరల అఘాయిత్యాన్నీ, ఆరాచకత్వాన్ని, అత్యాచారాలను దునుమాడిన ధీర వనిత భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా 'బాంచెన్, నీ కాల్మొక్కుతా' అనే బలహీనులతో బందూకులు చేతబూని రజాకార్ల కోటలను కొల్లగొట్టి, దొరల ఘడీలను కూలగొట్టి నాగళ్లతో దున్నిన విప్లవ వీరనారి మన చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు సమ్మయ్య, ఉపాధ్యక్షులు పున్నం రామ్మూర్తి, కార్యదర్శి మునిగంటి పెద్ద వెంకటేష్, కోశాధికారి మునిగంటి చిన్న వెంకటేశం, సంఘం సభ్యులు మునిగంటి సంతోష్, మునిగంటి రాజ కొంరయ్య, గోపిరాజు, ఐలయ్య, కాస్తరాజు, సురేష్, రాజానరసయ్య, రామచంద్రం, రాజయ్య, గుడికందుల రాజు, గుర్రం వాసుదేవ్, మాడెపు రమేష్ పూసల అశోక్, గోపగోని, నవీన్ రాజు, పాల్గొన్నారు.



# 'పోరాట స్ఫూర్తి వీరనారి చాకలి ఐలమ్మ'

**తుర్కయంజాల్‌లో**
**చాకలి ఐలమ్మకు ఘన నివాళులు'**

**తుర్కయంజాల్, విశాలభారతి:** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ఒక పోరాట స్ఫూర్తి అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె చూపిన తెగువ అందరికీ ఆదర్శనీయమని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య అన్నారు. సాగర్ రహదారి వివేకానంద చౌరస్తాలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కమ్మగూడ చాకలి ఐలమ్మ సంఘం నాయకులు కానుగుల యాదగిరి, బొమ్మరాజు అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొశికె ఐలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆమె స్ఫూర్తితో యువత, బడుగు, బలహీనవర్గాలు భాగస్వాములయ్యారన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆ మహనీయురాలిని స్మరించుకోవడం గొప్ప అనుభూతి అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంత్ గౌడ్, సాయిరెడ్డి, గౌని రాము గౌడ్, రాజు నాయక్, వెంకటేష్, రాజు, పాండు, శేఖర్ యాదవ్, శ్రీనివాస్, హనుమంత్ రెడ్డి, శంకర్, ఉపేందర్ గౌడ్, మహేష్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి వనస్థలిపురం భక్త సమాజం చేయూత

**25 కేజీల బియ్యం,నిత్యవసర సరుకులు అందజేసిన సి హెచ్ వి ఆర్ కె మూర్తి,వాణి దంపతులు**



**ఎల్బీనగర్,విశాలభారతి:** భారతీయుల్లో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకుని, నిరుపేదలు, అభాగ్యులకు అండగా నిలవాలని వనస్థలిపురం భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ రంగస్థలం నటులు, కళాకారులు, ప్రజా సేవకులు సి హెచ్ వి ఆర్ కె మూర్తి పిలుపునిచ్చారు. గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురం ఎన్జీవోస్ కాలనీలోని ఆయన నివాసంలో హయత్ నగర్ డివిజన్ వీరన్నగుట్ట వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన సేపూరు లక్ష్మి(46)కి 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులతో పాటు నగదును సిహెచ్ వి ఆర్ కే మూర్తి వాణి దంపతులు అందజేశారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన సేపూరు లక్ష్మి భర్త సేపూరు జంగాచారి(55) దాదాపు నాలుగేళ్ల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొన్న లక్ష్మి తన భర్తను అనేక ఆసుపత్రులను తిరిగి వైద్యం చేయించుకుని ఆరోగ్యం కుదుటపడడంతో జంగాచారి సెంట్రింగ్ పనికి వెళ్లిన క్రమంలో విద్యుత్ షాక్ గురై మూడు అంతస్తుల భవనంపై నుంచి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. దాదాపు నాలుగేళ్లుగా మంచానికే పరిమితమైన తన భర్తను రక్షించుకోవడం కోసం ఓవైపు ప్రభుత్వ ఆసుపత్రులకు తిరుగుతూ మరోవైపు దొరికిన కూలినాలి చేసుకొని తన భర్తను చూసుకుంటుంది. బాధితురాలి దీనఆవస్థను తెలుసుకున్న సిహెచ్ వి ఆర్ కే మూర్తి వాణి దంపతులు వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేశారు. దీనికి తోడుగా వనస్థలిపురం భక్త సమాజం సభ్యులు, ఎన్జీవోస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ కమిటీ సభ్యులు సైతం కొంత నగదును నిరుపేద కుటుంబానికి చెందిన మహిళా లక్ష్మికి అందజేసి తోడ్పాటు అందించారు. ఈ సందర్భంగా సిహెచ్ విఆర్కే మూర్తి మాట్లాడుతూ....నేటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకొని ఇతరులకు తోచినంత సేవ, సహాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మనం చేసే సేవ ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా ఉండాలని, ఎంతోమంది అభాగ్యులు నేటి రోజుల్లో కూడా కనీసం రెండు పూటలైన తిండి తినడానికి నోచుకోలేని పరిస్థితుల్లో జీవనం గడుపుతున్నారంటే మానవతవాదులు స్పందించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో మా వంతుగా సహకారాన్ని అందించామని, నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మి కుటుంబాన్ని మరికొందరు ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వనస్థలిపురం భక్త సమాజం ప్రముఖులు వివి శాస్త్రి, ప్రముఖ ప్రజా సేవకులు చిట్టి బాల నాగేశ్వరరావు, ఎన్జీవోస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ కార్యవర్గ సభ్యులు భాస్కర్, శ్యామ్,ప్రమోద్, మహావీర్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# 'అభివృద్ధి పనుల పరిశీలన'

**తుర్కయంజాల్, విశాలభారతి:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 22వ వార్డు కమ్మగూడ ఇందిరమ్మకాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఈ రోడ్డు పూర్తికావడం సంతోషంగా ఉందన్నారు. ఈ రోడ్డు ఏర్పాటుతో మూడు కాలనీలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి సహకారంతో పనులు పూర్తి చేశామన్నారు. రోడ్డు నిర్మాణానికి కొందరు అడ్డంకులు సృష్టించినా... ఎమ్మెల్యే సహకారంతో పూర్తిచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంత్ గౌడ్, సాయిరెడ్డి, గౌని రాము గౌడ్, రాజు నాయక్, వెంకటేష్, రాజు, పాండు తదితరులు పాల్గొన్నారు.



# సాయుధ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ

**తుంగతుర్తి,విశాలభారతి:** చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను వెంపటి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట వీరవనిత సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని అన్నారు. అనంతరం తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన చాకలి ఐలమ్మకు ప్రజలు ఘన నివాళులు అర్పించారు. కార్యకమంలో సహకార బ్యాంకు చైర్మన్ గుడిపాటి సైదులు,రజక సంగం అధ్యక్షులు ఇతరాజు అంజయ్య,జనరల్ సెక్రటరీ మడిపెద్ది సోమనర్సయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సగ్గం నర్సయ్య,రజక సంగం నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర క్యాబినెట్ లో రంగారెడ్డి కి అవకాశం ఇవ్వండి

**కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు కప్పరి రాజు**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవులపై ఉత్కంఠ నెలకొంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మరో ఆరుగురికి మంత్రి పదవి బాధ్యతలు ఇవ్వాలనే ఆలోచనలో రేవంత్ సర్కార్ రాష్ట్ర మంత్రివర్గంపై కసరత్తు జరుగుతుందనే చెబుతున్నారు. ఆరుగురికి మంత్రులుగా ఎవరిని తీసుకోవాలనే దానిపై ప్రాథమికంగా ఒక అవగాహనకు వచ్చినా ఇంకా కచ్చితమైన నిర్ణయం తీసుకోలేదని సమాచారం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి రాష్ట్ర మంత్రిగా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ యువనేత కప్పరి రాజు అధిష్టానాన్ని కోరారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలకేంద్రంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు మల్ రెడ్డి రంగారెడ్డి పార్టీ అభివృద్ధి కోసం నిస్వార్థం గా పనిచేసిన నాయకుడని, పార్టీ పట్ల తన నిబద్ధతను చూపించిన నాయకుడనీ కొనియాడారు. పార్టీ అగ్రనాయకులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవి బాధ్యతలు ఇవ్వాలని కోరారు.





# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

**దేవరకద్ర, విశాల భారతి:** చదువుతోపాటు క్రీడారంగాలలో రాణించాలని, అలాగే గెలుపు ఓటమిలను సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14&17 గేమ్స్ లో పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. త్వరలో సీఎం కప్ పేరిట రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబోతున్నామని తెలిపారు. తెలంగాణలో క్రీడా స్ఫూర్తిని నింపి జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో రాణించేలా తీర్చిదిద్దేందుకు రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. క్రీడల కోసమే 350 కోట్లను కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు



# పోరాటయోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ

**ముద్దగౌని రామ్మోహన్ గౌడ్.**

**ఎల్బీనగర్ విశాలభారతి:** తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఎల్ బి నగర్ నియోజకవర్గం చింతలకుంట చెక్ పోస్ట్ వద్ద చాకలి ఐలమ్మ ఐక్య వేదిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎల్ బి నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహంనకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంలో చాకలి ఐలమ్మ ఐక్య వేదిక అధ్యక్షుడు బాతురాజు నరసింహ, చంద్రయ్య, దుర్గయ్య గౌడ్, వెంకటేష్ గౌడ్, అంజయ్య , వెంకటేష్, శ్రీనివాస చారీ,ఈశ్వర్,రవీంద్ర చారి తదితరులున్నారు.



# చాకలి ఐలమ్మ జీవితం మార్గదర్శకం

- **బీఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి**
- **చాకలి ఐలమ్మ కు ఘన నివాళి**

**పటాన్ చెరు,విశాలభారతి:** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జీవితం అందరికీ ఆదర్శమని బీఆర్ఎస్ నేత వెన్నవరం ఆదర్శ్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా రామచంద్రపురం లోని ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, ఆకాంక్షలకు అనుగుణంగా కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పాలన సాగిందని ఆయన గుర్తు చేశారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి చాకలి ఐలమ్మ అని ఆయన కొనియాడారు. ఐలమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆదర్శ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, మహేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళ చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**


**పటాన్ చెరు,విశాలభారతి:** డిలపై గళమెత్తి, తెలంగాణ రాష్ట్రంలో భూ పోరాటానికి నాంది పలికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని.. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించి మహిళా చైతన్యానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ పేరును హైదరాబాదులోని మహిళా విశ్వవిద్యాలయానికి పెడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. వారి వారసులకు సైతం సమచిత గౌరవం కల్పించారని పేర్కొన్నారు. పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు కట్టపై అతి త్వరలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు అఫ్జల్, రజక సంఘం అధ్యక్షుడు మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ పోరాడే నేతలకు స్ఫూర్తి

**ఎమ్మెల్యే శ్రీగణేష్**

**విశాలభారతి, కంటోన్మెంట్ :** ఉద్యమ స్ఫూర్తి గా నిలిచినా ధీరవనిత చాకలి ఐలమ్మ పేరును సీఎం రేవంత్ రెడ్డి కోఠీ లోని మహిళా విద్యాలయానికి పెట్టారని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. కంటోన్మెంట్ మాడ్ ఫోర్ట్ దోభీఘాట్ వద్ద రజకసంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129 వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన ఐలమ్మ చేసిన పోరాట ఉద్యమ విశేషాలను స్థానికులతో పంచుకున్నారు.ఉద్యమ స్ఫూర్తిగా నిలిచినా చాకలి ఐలమ్మ తనలాంటి రాజకీయ నాయకుల పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. దొరలు పలు రకలుగా ఇబ్బందులు పెట్టినా ధైర్య సాహసాలతో అప్పటి ఆంధ్ర మహాసభ నాయకులతో కలిసి దొరభూములను పేదలకు పంచిపెట్టిన వీరవనిత ఐలమ్మ అని శ్రీ గణేష్ కొనియాడారు. పోరాట స్ఫూర్తిగా నిలిచిన ఆమె ఆశయాలు ఆచరణీయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులూ తదితరులు పాల్గొన్నారు.



# కీసరలో అక్రమ నిర్మాణాలపై చర్యలేవి

**కీసర మాజీ ఉపసర్పంచ్**



**విశాలభారతి,కీసర :** గురువారం కీసర ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో పాల్గొన్న కీసర మాజీ ఉప సర్పంచ్ తటాకం లక్ష్మణ్ శర్మ. ఈ సంధర్భంగా లక్ష్మణ్ శర్మ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి గంగన్నకు మార్చ్ నెలల్లో ఇటీవల కీసర గ్రామ పంచాయతీ ఉన్నప్పుడు సర్వే నంబర్ 196,198/2 లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి అని ఫిర్యాదు చేయడం జరిగింది.అప్పటి నుండి ఇప్పటి వరకు పంచాయతీ కార్యదర్శి ఎలాంటి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోలేదు అని అన్నారు.ఇటీవల ధమ్మాయిగూడ మున్సిపాలిటీలో కీసర మెర్జ్ కావడం జరిగింది. అయిన అట్టి అక్రమ నిర్మాణాలు మాత్రం ఆగడం లేదు అని అన్నారు.ఇప్పటికీ అయిన మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోనీ ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా చూడాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా నేను కీసర గ్రామ పంచాయతీ ఇన్ ఛార్జ్ తీసుకునే సమయానికే చాలా మేరకు ఇండ్లు నిర్మణించారు అయిన మా దృష్టికి వచ్చిన అక్రమ నిర్మాణాలకు సంబంధించిన ఇండ్లకు నోటీసులు కూడా ఇచ్చామని అన్నారు. అలాగే మా పై అధికారుల దృష్టిలో కూడా ఈ అక్రమ నిర్మాణాల గురించి తెలియ జేయడం జరిగింది అని అన్నారు.ఇట్టి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారికి జిల్లా అధికారుల సూచన మేరకు ఫోర్టిన్ పర్సెంట్ కింద అనుమతులు ఇవ్వడం కూడా జరిగింది.ఇటీవల థమ్మాయిగూడ మున్సిపాలిటీలో కీసర గ్రామ పంచాయతీ మెర్జ్ కావడం జరిగింది అని అన్నారు.మున్సిపల్ అధికారుల ఆదేశాల మేరకు అక్రమ నిర్మాణాలపై తగు చర్యలు చెప్పట్టానికి మేము సిద్ధంగానే ఉన్నాను అని అన్నారు.ఈ మీడియా సమావేశంలో లక్ష్మణ్ శర్మ తోపాటు జూపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.


విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com

vishalabharathi Telugu Daily
శుక్రవారం,
27.09.2024
హైదరాబాద్







# సూర్య, విక్రమ్‌లతో శంకర్

తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ తెరకెక్కించిన `భారతీయుడు 2` ఇటీవలే విడుదల కాగా, తదుపరి భారతీయుడు 3, గేమ్ ఛేంజర్ చిత్రాలను రిలీజ్ చేసేందుకు శంకర్ ప్రణాళికలు రచిస్తున్నారు. టాలీవుడ్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో `గేమ్ ఛేంజర్` అత్యంత భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇంతలోనే ఇప్పుడు శంకర్ తన తదుపరి భారీ ఫ్రాంఛైజీ చిత్రానికి సన్నాహకాల్లో ఉన్నారని కథనాలొస్తున్నాయి. ఇది పితామగన్ జోడీ సూర్య, విక్రమ్ కలయికలో ఉంటుందని, దీనిని మూడు భాగాలుగా శంకర్ తెరకెక్కిస్తారని తమిళ మీడియాలో కథనాలొస్తున్నాయి. `వేల్పారి` అనే నవల ఆధారంగా ఈ ఫ్రాంఛైజీ సినిమాలను రూపొందించనున్నారని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. కరోనా క్రైసిస్ సమయంలో తాను ఒక నవల చదివాననని, దాని నుంచి కొన్ని సన్నివేశాలను కాపీ కొట్టి దర్శకులు ఉపయోగించుకున్నారని శంకర్ ఇటీవల సీరియస్ అయ్యారు. వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని కూడా హెచ్చరించారు. ఇంతలోనే ఇప్పుడు వేల్పారి నవల ఆధారంగా శంకర్ సినిమా తీస్తున్నారన్న చర్చ సాగుతోంది. నిజానికి సూర్య శంకర్ కలయికలో ఓ భారీ చిత్రం తెరకెక్కనుందని కోలీవుడ్ లో చాలా కాలంగా గుసగసలు వినిపిస్తున్నాయి. కానీ ఇప్పుడు ఈ ప్రాజెక్టులో చియాన్ విక్రమ్ కూడా చేరడం మరింత ఆసక్తిని కలిగిస్తోంది. తమిళ సినిమాలలో అత్యంత కష్టపడి పనిచేసే స్టార్ గా సూర్యకు మంచి గుర్తింపు ఉంది. సూర్య ఇటీవల `సూరరై పొట్రు` చిత్రానికి ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డును అందుకున్నాడు. `జై భీమ్`లో తన పాత్రకు ప్రశంసలు అందుకున్నాడు. అలాగే పితామగన్ చిత్రంతో జాతీయ ఉత్తమ నటుడిగా చియాన్ విక్రమ్ అవార్డును అందుకున్న సంగతి తెలిసిందే. ఇద్దరు జాతీయ ఉత్తమ నటులతో నేషనల్ స్టాండార్డ్ డైరెక్టర్ సినిమా తీస్తుండడం ఉత్కంఠ రేకెత్తిస్తోంది.

# మహేష్ మూవీ అప్‌డేట్

సూపర్ స్టార్ మహేష్ బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో భారీ పాన్ వరల్డ్ మూవీకి సన్నాహకాల్లో ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. నటీనటుల ఎంపికను రాజమౌళి ఇప్పటికే ప్రారంభించారు. కొన్నాళ్ల క్రితం రాజమౌళి ఈ చిత్రంలో హీరోయిన్‌గా ఇండోనేషియా నటి చెల్సియా ఇస్లాన్‌ను లాక్ చేసాడని గుసగుసలు వినిపించాయి. ఇప్పటికే రాజమౌళి చెల్సియాపై స్క్రీన్ టెస్ట్ కూడా చేశారని టాక్ వినిపించింది. చెల్సియా అమెరికాలో జన్మించిన ఇండోనేషియా నటి. ఆమె 2014 నుండి 2017 వరకు ప్రసారమైన పాపులర్ సిట్‌కామ్ టెటాంగా మాసా గిటులో తన పాత్రతో పాపులరైంది. 2015 నుండి 2018 వరకు వరుసగా నాలుగు ఇండోనేషియన్ ఛాయిస్ అవార్డులను గెలుచుకుంది. ఈ భామకు ప్రపంచవ్యాప్తంగా గొప్ప పాపులారిటీ ఉంది. అందుకే రాజమౌళి చెల్సియాను ఫైనల్ చేసారని కథనాలొచ్చాయి. అంతేకాదు.. ఫారెస్ట్ అడ్వెంచర్ నేపథ్యంలో రూపొందనున్న ఈ చిత్రంలో ముగ్గురు అంతర్జాతీయ భామలు కథానాయికలుగా నటించేందుకు ఆస్కారం ఉందని తాజాగా గుసగుస వినిపిస్తోంది. చెల్సియాతో పాటు మరో ఇద్దరిని ఎంపిక చేయాల్సి ఉందిట. ఈ వార్త ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. కానీ ఇది ఫిల్మ్ సర్కిల్స్‌లో వైరల్‌గా మారింది.





# పవర్‌ఫుల్ 'పొట్టేల్'

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్ లో సాహిత్ మోత్ఖూరి డైరెక్ట్ చేస్తున్న'పొట్టేల్' రూరల్ బ్యాక్ డ్రాప్ లో సాగే ఫ్రెష్ అండ్ హానెస్ట్ నొవల్ కాన్సెప్ట్ మూవీ. ఈ చిత్రంలో అజయ్ ఇంపార్టెంట్, పవర్ ఫుల్ రోల్ పోషిస్తున్నారు. అజయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ అతనిని ఫెరోషియస్ అవతార్‌లో చూపిస్తూ బ్రాండ్ న్యూ పోస్టర్‌ను విడుదల చేశారు. షర్టు, లుంగీ ధరించి జీపుపై కూర్చొని పవర్ ఫుల్ గా కనిపించారు అజయ్. అతని సాల్ట్ అండ్ పెప్పర్ లుక్, ఇంటెన్స్ లుక్స్ క్యారెక్టర్ ఎగ్రెసన్ ని ప్రజెంట్ చేస్తున్నాయి. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే నిర్మిస్తున్న ఈ సినిమా దసరా కానుకగా విడుదల కానుంది. ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే ఆకట్టుకునే పోస్టర్‌లు, సూపర్ హిట్ పాటలు, టీజర్‌తో స్ట్రాంగ్ బజ్‌ని సృష్టించింది. ఈ చిత్రానికి మోనిష్ భూపతి రాజు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్, నార్ని శ్రీనివాస్ ఆర్ట్ డైరెక్టర్.

# కార్తి సినిమాను తక్కువ అంచనా వేయొద్దు

కొన్ని సందర్భాల్లో ఓ భారీ చిత్రం రిలీజవుతుంటే.. దాంతో పాటుగా వచ్చే చిన్న, మీడియం రేంజ్ సినిమాలను జనం విడుదల ముంగిట దాన్ని పెద్దగా పట్టించుకోరు. అది నామమాత్రంగా రిలీజవుతున్నట్లు అనిపిస్తుంది. ఆ పెద్ద సినిమా ధాటికి ఈ చిన్న/మీడియం రేంజ్ సినిమా ఏం తట్టుకుంటుందో అన్న సందేహాలు తలెత్తుతాయి. కానీ తీరా చూస్తే పెద్ద సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోతుంది. బజ్ లేని ఆ చిన్న/మిడ్ రేంజ్ సినిమానే అదరగొడుతూ ఉంటుంది. సంక్రాంతికి 'గుంటూరు కారం' తుస్సుమనిపిస్తే.. 'హనుమాన్' ఎలా ఇరగాడేసిందో తెలిసిందే. ఇక ఇటీవల ఇండిపెండెన్స్ డే వీకెండ్లో రిలీజైన క్రేజీ మూవీస్ మిస్టర్ బచ్చన్, డబుల్ ఇస్మార్ట్ బోల్తా కొట్టగా, 'ఆయ్' అనే చిన్న సినిమా సూపర్ హిట్ అయింది. ఈ నేపథ్యంలో 'దేవర'కు పోటీగా రిలీజవుతున్న తమిళ డబ్బింగ్ మూవీ 'సత్యం సుందరం'ను తక్కువ అంచనా వేయకూడదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. . ప్రస్తుతం తెలుగు ప్రేక్షకుల దృష్టంతా 'దేవర' మీదే ఉంది. అడ్వాన్స్ బుకింగ్స్ ఒక రేంజిలో జరుగుతున్నాయా చిత్రానికి. 'సత్యం సుందరం'ఐు ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఐతే 'దేవర'కు ఎదురెళ్లడం ఎందుకని ఒక రోజు లేటుగా ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ఆ సమయానికి 'దేవర' టాక్ బయటికి వచ్చేస్తుంది. 'సత్యం సుందరం' ట్రైలర్ చూస్తే అది గుండెల్ని పిండేసే హృద్యమైన సినిమాలా కనిపిస్తోంది. ట్రైలర్ ఒక పాజిటివ్ ఫీలింగ్ ఇచ్చింది. చెన్నైలో ఈ సినిమాకు ప్రివ్యూ షో వేయగా.. అద్భుతమైన టాక్ వచ్చింది. కార్తి, అరవింద్ స్వామిల కెరీర్లో ఇది మైల్ స్టోన్ మూవీ అంటున్నారు. ఇప్పటికి మన జనాల దృష్టి ఈ సినిమా మీద పడలేదు కానీ.. శనివారం కచ్చితంగా దీని మీద ఒక లుక్కేస్తారు. 'దేవర' టాక్ అటు ఇటుగా ఉంటే ఈ సినిమాకు పెద్ద ప్లస్ అయినట్లే. 'దేవర' తాలూకు ఓవర్ ఫ్లోస్ కూడా ఈ సినిమాకు కలిసొస్తాయి. టాక్ పరంగా అంతరం ఉంటే.. 'దేవర'ను 'సత్యం సుందరం' దెబ్బ తీసినా ఆశ్చర్యం లేదు.







# ముఖ్యమంత్రి సహాయ నిధికి 25 లక్షల విరాళం

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లో ఇటీవల భారీ వర్షాల వల్ల వరదలు వచ్చాయి. ముఖ్యంగా విజయవాడలోని బుడమేరు పొంగడంతో భారీ నష్టం వాటిల్లింది. అయితే వరద బాధితుల సహాయార్థం ఇప్పటికే ఎందరో సినీ ఇతర రంగాల ప్రముఖులు అండగా నిలిచారు. ఇప్పుడు ఎఫ్ ఎన్ సీ సీ తరఫున ఆంధ్ర ప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడుని కలిసి 25 లక్షల విరాళాన్ని ప్రెసిడెంట్ జి ఆదిశేషగిరిరావు, సెక్రెటరీ మోహన్ ముళ్ళపూడి, జాయింట్ సెక్రటరీ పెద్దిరాజు అందజేశారు. ప్రెసిడెంట్ జి ఆదిశేషగిరిరావు, మాట్లాడుతూ... ప్రకృతి విపత్తులు సంభవించినా ప్రతిసారి ఎఫ్ ఎన్ సీ సీ క్లబ్ సహాయ కార్యక్రమాలలో ముందు వుంటుంది అని తెలియ చేశారు. ఈ సందర్భంగా సెక్రెటరీ మోహన్ ముళ్ళపూడి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోగాని తెలంగాణలోగాని ఎలాంటి విపత్తు వచ్చినా ఎఫ్ ఎన్ సీ సీ తరఫున సహాయం గతంలో చేసాం ఇప్పుడు, ఎప్పుడు చేయడానికి ముందుంటాం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడుని కలిసి 25 లక్షలు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి 25 లక్షలు విరాళం ఇచ్చారు.

# తన ఫేవరెట్ డైరెక్టర్‌తో సామ్ ఫోజ్



రాజ్ అండ్ డీకేతో బ్యాక్ టు బ్యాక్ వెబ్ సిరీస్ లకు పని చేస్తోంది సమంత రూత్ ప్రభు. `ఫ్యామిలీమ్యాన్ 2`లో రాజీ పాత్రతో సమంతకు బిగ్ టర్నింగ్ పాయింట్ ని ఇచ్చారు ఈ దర్శకద్వయం. దీంతో వరుసగా సామ్ వారితో కలిసి పని చేస్తోంది. సిటాడెల్: హనీ బన్ని స్ట్రీమింగుకి రెడీ అవుతోంది. ఇంతలోనే రక్త బ్రహ్మాండ్ అనే వెబ్ సిరీస్ కోసం రాజ్ అండ్ డీకేతో కలిసి పని చేస్తోంది సమంత. ప్రస్తుతం సామ్ తన ఫేవరెట్ దర్శకులతో కలిసి బ్రిటన్ పర్యటనలో ఉన్నారు. అమెజాన్ ప్రైమ్ వీడియోలో హనీ బన్నీ గ్రాండ్ ప్రీమియర్‌కు ముందు ప్రత్యేక ప్రదర్శనకు హాజరు కావడానికి సమంత లండన్‌కు వెళ్లింది. తాజాగా దర్శకుడు రాజ్, రచయిత సీతా ఆర్ మీనన్‌తో కలిసి ఉన్నప్పటి కొన్ని ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. ఫోటోలో సమంత రాజ్ - సీతతో కలిసి నవ్వుతూ కెమెరాలకు పోజులిచ్చింది. ముగ్గురి మధ్య పిక్చర్ పర్ఫెక్ట్ మూవ్ మెంట్ ఇది. లండన్‌లో జరిగిన ఈవెంట్ లో వీరంతా చాలా సందడి చేసారు. ఈవెంట్ నుంచి సమంత తన కొత్త స్లిమ్మింగ్ రూపాన్ని రివీల్ చేసే చాలా సోలో ఫోటోలను కూడా పోస్ట్ చేసింది. షీర్ నెక్‌లైన్‌తో రూపొందించిన జంప్‌సూట్ సామ్ రూపానికి గ్లామ్ ని అద్దింది. లండన్ లో జరిగిన కార్యక్రమంలో సమంతతో పాటు ప్రియాంక చోప్రా, మటిల్డా తదితరులు పాల్గొన్నారు. వరుణ్ ధావన్ ఈవెంట్ లో కనిపించలేదు. కానీ రాజ్ అండ్ DK, రస్సో బ్రదర్స్ సహా సిటాడెల్ మొత్తం టీమ్ హాజరయ్యారు. సిటాడెల్: హనీ బన్నీ, నవంబర్ 7 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారం ప్రారంభమవుతుంది. ఇది ప్రియాంక చోప్రా -రిచర్డ్ మాడెన్ నటించిన అమెరికన్ స్పై యాక్షన్ టెలివిజన్ సిరీస్ కి భారతీయ స్పిన్-ఆఫ్. మునుముందు సీక్వెల్స్ ను మేకర్స్ కొనసాగించనున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.